# ప్రొఫెసర్ నాగేశ్వర్ ఘటనతో సెంటిమెంట్!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఏపీలో ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఏపీ రాజకీయాలపై తనదైన రీతిలో విశ్లేషించారు ప్రొఫెసర్ నాగేశ్వర్. చంద్రబాబు నమ్మదగిన మిత్రుడు కాదని.. జగన్మోహన్ రెడ్డి శాశ్వత మిత్రుడు అని.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చెప్పినట్లు.. జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టాలని కోరినందుకు క్లాస్ పీకినట్లు.. తనకు విశ్వసనీయంగా తెలిసిందని ప్రొఫెసర్ నాగేశ్వర్ చెప్పిన సంగతి తెలిసిందే. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఫేవర్ చేసేందుకు రాజకీయ ప్రేరేపిత విశ్లేషణ చేశారంటూ కూటమి అనుమానించింది. ఈ వ్యాఖ్యలను జనసేన ఖండించడంతోపాటు ప్రొఫెసర్ నాగేశ్వర్ పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ పరిణామాల క్రమంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తన మాటలను వెనక్కి తీసుకున్నారు. అయినా పోలీస్ కేసు కొనసాగుతుండడం విశేషం.

**వరుసగా స్పందిస్తున్న నేతలు..**

అయితే తెలంగాణ రాష్ట్ర నేతలు ఇప్పుడు స్పందిస్తున్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ పై కేసును ఖండించారు కేటీఆర్. ఇప్పుడు తాజాగా కల్వకుంట్ల కవిత సైతం ఖండించారు. మరోవైపు సిపిఎం నారాయణ, నటుడు ప్రకాష్ రాజ్ వంటి వారు స్పందించి.. నాగేశ్వర్ పై జరుగుతున్న పరిణామాలను ఖండించారు. మరోవైపు తెలంగాణ పోలీసుల సాయంతో ప్రొఫెసర్ నాగేశ్వర్ అరెస్టుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వార్తలు వస్తున్నాయి. దీనిపై తాజాగా స్పందించారు తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కవిత. నాగేశ్వరరావు అరెస్టు చేయడం అంటే తెలంగాణ పై దాడి చేయడమేనని కవిత స్పష్టం చేశారు. ఏపీలో అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇది మేధావుల గొంతు నొక్కే ప్రయత్నంగా అభివర్ణించారు.

**పెరుగుతున్న మద్దతు**

అయితే అటు తిరిగి ఇటు తిరిగి ఈ పరిణామాలు తెలంగాణ రాష్ట్రంపై జరుగుతున్న దాడిగా అటు కేటీఆర్, ఇటు కవిత అభివర్ణిస్తుండటం విశేషం. గత కొద్ది రోజులుగా ప్రొఫెసర్ నాగేశ్వర్ కామెంట్స్ తెలుగు రాష్ట్రాల్లో సెగలు నింపాయి. ప్రకాష్ రాజు తాజాగా మద్దతు తెలిపారు ప్రొఫెసర్ నాగేశ్వర్ కు.. అయితే వైసీపీతో ఒప్పందంలో భాగంగా కూటమి విచ్ఛిన్నానికి జరుగుతున్న కుట్రగా ఆ మూడు పార్టీలు అభివర్ణిస్తున్నాయి. ఎన్నికలకు ముందు కూడా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండడాన్ని అడ్డగోలుగా ప్రొఫెసర్ నాగేశ్వర్ సమర్థించుకోవడానికి గుర్తు చేస్తున్న ఈ కూటమి పార్టీల శ్రేణులు. ఇది ముమ్మాటికి కూటమిపై జరుగుతున్న కుట్రగా నమ్ముతున్నాయి. మరోవైపు ప్రొఫెసర్ నాగేశ్వర్ కు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మిత్రపక్షాలుగా ఉన్న నేతలు మద్దతు తెలుపుతూ ఉండడం కూడా కూటమి పార్టీల్లో అనుమానం పెరుగుతోంది. మొత్తానికైతే ప్రొఫెసర్ నాగేశ్వర్ ఘటనతో ఇప్పుడు మరోసారి సెంటిమెంటును రగిలించే పనిలో ఉన్నారు తెలంగాణ నేతలు.

## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

హైదరాబాద్: రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కేంద్రం మద్దతు ధరలు ప్రకటిస్తున్నప్పటికీ పంటలను మాత్రం పూర్తిస్థాయిలో కొనడం లేదని అన్నారు. సోమవారం సచివాలయంలో సీపీఎం రాష్ట్ర నాయకులు.. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ నేతృత్వంలో ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పండిన పంటలో 30 శాతం కూడా సేకరించడం లేదని విమర్శించారు. పంట కొనుగోళ్ల విషయంలో కేంద్రాన్ని ప్రశ్నించాలని వారికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తోందన్నారు. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని, మొక్కజొన్నను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. కొనుగోళ్లపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నామని సీఎం చెప్పారు. బెంగాల్ ఎన్నికల కారణంగా హమాలీల కొరత ఏర్పడిందని, ఎండ తీవ్రత వల్ల మధ్యాహ్న సమయంలో పనులు మందగిస్తున్నాయని పేర్కొన్నారు. మూసీ నిర్వాసితులకు అక్కడే ఇళ్లు..: కాగా, మూసీ నిర్వాసితులకు స్థానికంగానే ఇళ్లు మంజూరు చేస్తామని సీపీఎం నేతలకు సీఎం హామీ ఇచ్చారు. మూసీ అంశంపై బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. మూసీని అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, ఈ ప్రాజెక్ట్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

## జాతీయ రాజకీయాల్లోకి యనమల!

లేదన్న ప్రచారం నడుస్తోంది. తెలుగుదేశం మూడు స్థానాలు తీసుకోనుంది. జనసేనకు తొలిసారిగా రాజ్యసభలో ప్రాతినిధ్యం దక్కనుంది. అయితే ఈసారి మూడు పదవులు.. మూడు వర్గాలకు ఇస్తారని తెలుస్తోంది. బీసీలకు ఒకటి, ఎస్సీలకు ఒకటి, ఇతరులకు ఒకటి అన్నట్టు చంద్రబాబు ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. బీసీలకు సంబంధించి యనమల రామకృష్ణుడు పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. అయితే యనమల రామకృష్ణుడు రాజ్యసభకు వెళ్లడం ద్వారా కేంద్ర క్యాబినెట్లో చోటు దక్కించుకోవాలని చూస్తున్నట్లు సమాచారం. ఆయన ఆ ఆలోచనతోనే రాజ్యసభ పై ఎక్కువగా ఆసక్తి పెంచుకున్నారు.

**టిడిపి ఆవిర్భావం నుంచి..**

1983లో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఆ ఎన్నికల్లో గెలిచిన యనమలకు మంత్రి పదవి దక్కింది. 1989లో రెండోసారి పోటీ చేసి గెలిచారు. కానీ తెలుగుదేశం అధికారంలోకి రాలేదు. 1994లో మరోసారి గెలిచారు యనమల. ఈసారి మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. కానీ అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆయనను స్పీకర్ గా ఎంపిక చేశారు. 1995లో టిడిపి సంక్షోభ సమయంలో స్పీకర్ గా ఉన్న యనమల కీలకంగా వ్యవహరించారు. నాడు చంద్రబాబు నాయకత్వాన్ని గుర్తించి అవకాశం ఇచ్చారు సభలో. అలా చంద్రబాబుకు సన్నిహిత నేతగా మారిపోయారు. అందుకే 1999లో ఆయనకు మంత్రిగా అవకాశం కల్పించారు చంద్రబాబు. 2004, 2009 సమయంలో పిఎసి చైర్మన్ గా, ఎమ్మెల్సీగా కూడా ఛాన్స్ ఇచ్చారు. 2014లో ఎమ్మెల్సీగా ఉన్న యనమలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. 2019లో ఓడిపోయిన ఎమ్మెల్సీగా కొనసాగింపు ఆయనకు లభించింది. 2024లో మాత్రం ఆయన కేంద్ర రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని రాజ్యసభ పదవి కోరుకున్నారు.

**చంద్రబాబు ద్వారా వ్యూహం..**

యనమల ఇప్పుడు కేంద్రం మంత్రివర్గంలో చోటు కోసం రాజ్యసభ పదవి కోరుకుంటున్నారు. రాష్ట్ర మంత్రిగా సుదీర్ఘకాలం పని చేశారు యనమల. కానీ కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లాలన్న ఆయన ఆశ తీరలేదు. అలా రాజ్యసభకు ఎంపికై కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నారు. చంద్రబాబు ద్వారా తన చిరకాల వాంఛ తీరుతుందని భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## కరీంనగర్‌నీదా? నాదా? సై!

దృష్టి పెట్టడం విశేషం. అయితే కాంగ్రెస్ పార్టీ సర్వశక్తులు ఒడ్డుతోంది కరీంనగర్ పై. ఇటీవల బండి సంజయ్ కుటుంబ వివాదం నేపథ్యంలో పట్టు బిగించేందుకు ప్రయత్నిస్తోంది. బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ తన పూర్తి దృష్టి కరీంనగర్ పై పెట్టారు. భారత రాష్ట్ర సమితి నిలువరించి మరి ఆయన నిలబడ్డారు. అయితే కాంగ్రెస్ పార్టీ సైతం కరీంనగర్ జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నేతలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి బలోపేతం కావాలని చూస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి కరీంనగర్లో ప్రథమ స్థానంలో నిలవాలన్నది కాంగ్రెస్ ఆలోచన. అయితే ఇదే ఊపుతో కరీంనగర్ జిల్లాను మొత్తం కాషాయం చేయాలని బండి సంజయ్ భావిస్తున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## ఒక్కటైనా కట్టారా?

(మొదటి పేజీ తరువాయి)

కూకట్‌పల్లి (హైదరాబాద్): అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా..హైదరాబాద్ నగరానికి కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన అనేక ఫ్లై ఓవర్లు మొదలుకుని టిమ్స్ ఆసుపత్రి దాకా ప్రతి ఒక్కటీ తామే నిర్మించామని, ప్రస్తుతం వాటికే సీఎం రేవంత్‌రెడ్డి రిబ్బన్ కట్ చేస్తూ తామే నిర్మించామని చెప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నగరానికి ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయలేని అసమర్థ ప్రభుత్వం అని మండిపడ్డారు. రెండున్నర సంవత్సరాల్లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించినట్టు నిరూపించినా రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. సోమవారం కూకట్‌పల్లిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం అభివృద్ధి పైనే దృష్టి పెట్టాం. తెలంగాణకు 24 గంటల కరెంటు, తాగునీటిని అందించింది కేసీఆరే. కానీ అసెంబ్లీ ఎన్నిలప్పుడు అడ్డగోలుగా హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రతి వర్గాన్ని మోసం చేసింది. ప్రభుత్వ విధానాలతో హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా దెబ్బతింది. లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు, సెంట్రింగ్ కార్మికులకు ఉపాధి లభించకుండా పోయింది.

# ఏపీ లిక్కర్ స్కామ్‌లో సంచలనం!

**వేల కోట్ల రూపాయల పక్కదారి..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్నది ప్రధాన ఆరోపణ. వేల కోట్ల రూపాయలు పక్కదారి పట్టించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో కీలక అరెస్టులు కూడా జరిగాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి. ఈయనకు గతంలో విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఆయన భార్య జానకి లక్ష్మి కి సంబంధించిన వ్యాపారాల్లో సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. మాజీ ఎంపీ కేసినేని నాని ఈ ఆరోపణలు చేశారు. చిన్ని వల్ల తన పొలిటికల్ కెరీర్ టిడిపిలో నాశనం అయిందని.. ఆయన తీరుతోనే టిడిపికి దూరం కావాల్సి వచ్చిందన్న ఆవేదన నానిలో ఉండేది. అందుకే రాజ్ కసిరెడ్డి తో ఎంపీ చిన్నికి సంబంధాలు ఉన్నాయని ఆరోపణలు చేశారు నాని. ఏకంగా సీఎం చంద్రబాబుకు సైతం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గతంలో జానకి లక్ష్మి కి నోటీసులు ఇచ్చింది ఈడి. ఇప్పుడు మరోసారి విచారణకు హాజరు కావాలంటూ ఈడి నోటీసులు జారీ చేయడం విశేషం.

**ఆర్థిక లావాదేవీలపై..**

మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నారు రాజ్ కసిరెడ్డి. సూత్రధారిగా భావిస్తున్న ఈయన ఆర్థిక లావాదేవీలపై ఈడి ప్రధానంగా దృష్టి పెట్టింది. ఎంపీ కేసినేని చిన్ని భార్య జానకి లక్ష్మి కి చెందిన ఫ్రైడ్ ఇన్ఫ్రా కాన్ ఎల్ఎల్పీ కంపెనీతో సాగిన అంతర్గత ఒప్పందాలపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. మద్యం కుంభకోణం ద్వారా వచ్చిన అక్రమ లాభాలు, నేరపూరిత సొమ్ము హవాలా, థర్డ్ పార్టీ ఒప్పందాల రూపంలో ఈ కంపెనీలోకి మళ్లాయి అనే అనుమానాలు ఉన్నాయి. అందుకే ఈడి గట్టి దృష్టి పెట్టింది. అయితే అధికార పార్టీకి చెందిన ఓ ప్రముఖ ఎంపీగా ఉన్న భార్యకు నోటీసులు అందడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఆరోపణలను ఎంపీ కేసినేని చిన్ని ఖండించారు. సదరు కంపెనీ కేవలం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఒక ల్యాండ్ డెవలప్మెంట్ కోసం ఏర్పాటు చేసిన దిగా తేల్చారు. తమ కుటుంబానికి ఎలాంటి అక్రమ లావాదేవీలతో సంబంధం లేదని చెప్పుకొచ్చారు.

## వడదెబ్బతో 49 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వడదెబ్బకు గురయ్యే వారి సంఖ్యా పెరుగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సోమవారం వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో 49 మంది చనిపోయారు. వరంగల్ జిల్లా బుధరావుపేటలో గుండ్రపల్లి సదయ్య (58), ధర్మారంలో అంకేశ్వరపు సమ్మక్క (70), దమ్మన్నపేటలో అనసూర్య (68), ఖిలా వరంగల్ పడమరకోటలో బొల్లం వీరమల్లు (68), మొండ్రాయిలో తండ చేరాలు (75), పుల్లయబోడులో భూక్య నరేశ్ (29), సర్వాపురానికి చెందిన మండల వీరయ్య (74) వడదెబ్బతో మృతిచెందారు. పరకాల డిపోనకు చెందిన కండక్టర్ బి.శంకర్ (48) విధుల్లో భాగంగా భద్రాచలం నుంచి పరకాల బయలుదేరి కొత్తగూడెం దాటిన తర్వాత అనిశెట్టిపల్లి వద్ద వేడిగాలితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఆర్టీసీ డ్రైవర్, ప్రయాణికులు కొత్తగూడెం ఆస్పత్రికి తరలిస్తుండగానే ప్రాణం కోల్పోయాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నగరంపల్లిలో గొర్రెలకాపరి కోడారి సాంబయ్య(52), అంకుషాపూర్‌లో వ్యవసాయ కూలీ మహమ్మద్ సైద్‌ఖాన్ (42), జనగామ జిల్లా రంగరాయగూడెంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో అదే గ్రామానికి చెందిన రైతు నెలమంచ ఎలేందర్‌రెడ్డి (39) ఎండ తీవ్రతకు అస్వస్థతకు గురై చనిపోయాడు. శివునిపల్లికి చెందిన పిట్టల శంకర్--రవళి దంపతుల కుమారుడు అక్షిత్ (4) ఎండ తీవ్రతతో మృతి చెందాడు.

# టిడిపికి మరో గవర్నర్ గిరి!

(మొదటి పేజీ తరువాయి)

అందులో భాగంగా తెలుగుదేశం పార్టీకి ఒక గవర్నర్ పోస్ట్ ఇవ్వాలని చూస్తున్నారు. మొన్ననే పూసపాటి అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పోస్టు లభించింది. ప్రస్తుతం ఆయన గోవా గవర్నర్ గా ఉన్నారు.

**యనమల విముఖత..**

తెలుగుదేశం పార్టీకి గవర్నర్ పోస్ట్ ఇస్తే ఎవరికి కేటాయిస్తారు అంటే.. ముందుగా గుర్తొచ్చే పేరు యనమల రామకృష్ణుడు. ఆయన తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడు. 1983 నుంచి 2004 వరకు ఎమ్మెల్యేగా కొనసాగుతూ వచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి ఆయన మంత్రి అయ్యారు. 2014లో ఎమ్మెల్సీగా ఉన్న యనమలను తన క్యాబినెట్లోకి తీసుకున్నారు చంద్రబాబు. 2024లో ఎమ్మెల్సీగా ఉన్న యనమలకు మంత్రి పదవి దక్కలేదు. ఎమ్మెల్సీగా కొనసాగింపు లేదు. అయితే ఆయన రాజ్యసభ పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు గవర్నర్ పదవి ఇస్తామన్నా ఆయన సుముఖంగా లేరని తెలుస్తోంది. ఎందుకంటే రాజ్యసభకు ఎంపికై కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లాలన్నది ఆయన ఆలోచన.

**ప్రతిభా భారతి ఫైనల్..**

ఇప్పుడున్న పరిస్థితుల్లో గవర్నర్ గా మాజీ మంత్రి, మాజీ స్పీకర్ ప్రతిభా భారతిని ఎంపిక చేస్తే బాగుంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. సీఎం చంద్రబాబు సైతం ఆమె విషయంలో సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళా నేత. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వస్తున్నారు. 1983లో తొలిసారిగా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. అప్పటినుంచి టిడిపి మంత్రివర్గంలో చోటు దక్కించుకుంటూ వస్తున్నారు. 1999లో శాసనసభకు స్పీకర్ కూడా అయ్యారు. కానీ 2004, 2009, 2014 ఎన్నికల్లో మాత్రం ఓటమి చవి చూశారు. దీంతో ఒకసారి ఆమెకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు చంద్రబాబు. ఇప్పుడు ఆమె కుమార్తె గ్రీష్మ ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆమెకు గవర్నర్గా ఛాన్స్ ఇస్తే ఒక మహిళగా, ఎస్సీ మహిళగా గుర్తింపు ఇచ్చినట్లు అవుతుంది. గవర్నర్ పోస్ట్ కేటాయిస్తే ప్రతిభా భారతి పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# మళ్లీ పెరిగిన ఇంధన ధరలు

నుంచి రూ. 95.20కి పెరిగింది. ఇంధన ధరలు 2022 మే తర్వాత ఇంత అత్యధిక స్థాయికి చేరుకోవడం ఇదే మొదటిసారి. హొర్ముజ్ జలసంధిని తిరిగి తెరువడానికి అమెరికా, ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిన తర్వాత ప్రపంచ చమురు ధరలకు ప్రాథమిక ప్రమాణమైన బెరట్ క్రూడ్ 5 శాతానికి పైగా పడిపోయింది. ఇరాన్ అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, అలాగే కీలకమైన ప్రపంచ చమురు రవాణా మార్గమైన హొర్ముజ్ జలసంధి గుండా నౌకాయానానికి అంతరాయం కలుగడంతో ఫిబ్రవరి నెలాఖరు నుంచి ప్రపంచ ముడి చమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగాయి. ఫిబ్రవరి 28న యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి గృహోపయోగ వంటగ్యాస్ ధరను 14.2 కిలోల సిలిండర్ రూ. 60, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్(సీఎన్‌జీ) ధరను మే మధ్య నుండి కిలోకు రూ. 4 చొప్పున పెంచారు.

పెట్రోల్, డీజిల్ ధరల తాజా పెంపుపై ప్రతిపక్షాలు ప్రభుత్వంపై సోమవారం దాడిని కొనసాగించాయి. అంతర్జాతీయ ముడి చమురు ధరలు నిలకడగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శించారు. ఇంధన ధరలను పదేపదే పెంచడం




ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇంధన లూటీని కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. సామాన్య ప్రజల పొదుపు మొత్తాలను దగ్ధం చేసేందుకు మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని ఖర్గే వ్యాఖ్యానించారు. మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక్క డాలరు కూడా పెరుగలేదని ఆయన చెప్పారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014లో రూ. 71.41 ఉన్న లీటర్ పెట్రోల్ ధరను 2026 నాటికి రూ. 102.71కి పెంచిందని ఖర్గే చెప్పారు. అదే విధంగా లీటర్ డీజిల్ ధరను రూ. 56.71 నుంచి రూ. 95.20కి చేర్చిందని చెప్పారు. రష్యా, ఇరాన్ నుంచి తక్కువ ధరలకు ముడి చమురును ఎందుకు భారత్ కొనుగోలు చేయడం లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్నించారు.

**పీఎన్‌జీ ఉంటే ఎల్పీజీ బంద్**

పైప్డ్ నేచురల్ గ్యాస్(పీఎన్‌జీ) వినియోగదారులు ఇకపై ఎల్‌పీజీ సిలిండర్లను కొనుగోలు చేయకూడదని భారత ప్రభుత్వం సోమవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం తలెత్తడంతో, ప్రభుత్వం కొన్ని పరిశ్రమలకు ఎల్‌పీజీ సరఫరాను ఇప్పటికే నిలిపివేసింది.

మే 15న లీటర్‌కు రూ.3 చొప్పున తొలిసారిగా రిటైల్ ఇంధన ధరలను పెంచగా ఆ తర్వాత మే 19న 90 పైసలు, మే 23న పెట్రోల్ ధరలు 87 పైసలు, డీజిల్ ధరలు 91 పైసలు లీటర్‌కు పెరిగాయి. స్థానిక పన్నుల కారణంగా రాష్ట్రాలవారీగా ధరలు మారుతూ ఉంటాయి. సోమవారం పెంపు తర్వాత ముంబైలో పెట్రోల్ ధర లీటర్‌కు రూ. 111.21, డీజిల్ ధర రూ. 97.83గా ఉండగా, కోల్‌కతాలో ధరలు వరుసగా రూ. 113.51, రూ. 99.82కి పెరిగాయి. చెన్నైలో పెట్రోల్ ధర లీటర్‌కు రూ. 107.77, డీజిల్ ధర లీటర్‌కు రూ. 99.55గా ఉంది.

# రైతులకు అండగా నేనున్నాను అధైర్య పడవద్దు





## ధాన్యం కొనుగోలు సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్న....

## ఈసారి ధాన్యం ఉత్పత్తి పెరిగింది

## అంకిరెడ్డి గూడెం లో ప్రైవేటు గోదాము పరిశీలన....

## చింతలగూడెంలో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం...

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్. మే 25,క్రైమ్ మిర్రర్ :** ఈ సంవత్సరం ధాన్యం దిగుబడి గతంలో కంటే ఇప్పుడు నాలుగు రెట్లు పెరిగిందని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మండలం అంకిరెడ్డి గూడెంలో రైతుల కోసం కేటాయించిన ప్రైవేటు గోదామును ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పరిశీలించారు. అలాగే చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని, ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడను, నారాయణపూర్ మండల కేంద్రంలో 13 లక్షల వ్యయంతో నిర్మించిన ముదిరాజ్ కమ్యూనిటీ భవనాన్ని, 17 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రజక కమ్యూనిటీ భవనాలను ఆయన తన చేతుల మీదుగా స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో కాస్త ఆలస్యమైన విషయము వాస్తవమేనని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో యుద్ధ ప్రాతిపదికన జరిగేటట్లు సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు ఎప్పటికప్పుడు సివిల్ సప్లై అధికారులతో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులు అధైర్యపడవద్దని ఆయన తెలిపారు.వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో ఎన్నికలు ఉండటం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. ఈసారి చౌటుప్పల్, నారాయణపూర్ మండలాల్లో ధాన్యం ఉత్పత్తి ఎక్కువగా పెరిగిందని పేర్కొన్నారు.ధాన్యం కొలుగోలు విషయంలో కొంతమంది మిల్లర్ల తప్పిదం కూడా ఉందని తెలిపారు.లక్షా యాభై వేల క్వింటా ల సామర్థ్యం గల ప్రైవేట్ గోదామును రైతుల వరి ధాన్యం నిలువ చేయడానికి తీసుకుంటున్నామని వచ్చే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించిన్నట్లు తెలిపారు. ధ్యానం సేకరణపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దలతో, ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నామని అన్నారు. ధాన్యం దిగుబడి ఎక్కువ పెరగడం,హమాలీల కొరత, కొందరు మిల్లర్ల వ్యవహారంతో ధాన్యం సేకరణ ఆలస్యమైన మాట వాస్తవమేనని అన్నారు.

**ప్రభుత్వం తరపున రైతులకు క్షమాపణ చెబుతున్న...**

రాత్రింబవళ్లు కష్టపడి రైతులకు అండగా ఉండాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.రాబోయే పది రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేస్తామని మాట ఇస్తున్నాని అన్నారు. ఎక్కువ నిలువ సామర్థ్యం ఉన్న ప్రైవేటు గోదాములను కూడా రైతుల కోసం మాట్లాడి తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రాబోయే పది రోజుల్లో ధాన్యం కొనుగోలు సేకరణ ప్రక్రియను పూర్తిగా ముగిస్తామని,రైతులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ కుమార్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బురాజు గౌడ్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 25 (క్రైమ్ మిర్రర్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు .బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్ గా తనను నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్ కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్ కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు

# గంగారాం పెద్ద చెరువు కబ్జాలకు గుర్రై సగానికి కుచించుకుపోయింది

## తక్షణమే గంగారం చెరువు పనులను పారదర్శకంగా చేపట్టాలి

## చెరువు భూములను ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బీజేపీ యువనేత రగిరి సాయిరాం గౌడ్ ఆవేదన



**కూకట్ పల్లి,మే 25 (క్రైమ్ మిర్రర్):** ఒకప్పుడు 118 ఎకరాల్లో విస్తరించి ఉన్న గంగారాం పెద్ద చెరువు ప్రస్తుతం సగానికి పైగా కుచించుకుపోయిందని బీజేపీ యువనేత రగిరి సాయిరాం గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో నీరు లేకపోవడంతో చుట్టుపక్కల కాలనీల్లో బోర్లు ఎండిపోతున్నాయని, ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. సుందరీకరణ పేరుతో అసలు ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని ఆయన విమర్శించారు. చెరువు పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. చెరువు స్థలాలు కబ్జాలకు గురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. తక్షణమే గంగారాం చెరువు సుందరీకరణ పనులను పారదర్శకంగా చేపట్టడంతో పాటు, అక్రమంగా ఆక్రమించుకున్న చెరువు భూములను తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా చెరువు భూములను ఆక్రమించిన కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం, అధికారులను ఆయన కోరారు. ప్రజల నీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ప్రజా సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

## రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

## శంషాబాద్ నుంచి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, యువకులు బీఆర్ఎస్‌లో చేరిక

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలను ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150 మంది బీజేపీ, కాంగ్రెస్ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కార్తీక్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్‌గా బక్క శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్‌యాదవ్‌లని నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, రాచమల్ల జయసింహ, వెంకట్‌రెడ్డి, హనుమంత్, గౌస్, కొత్వాల్‌గూడ అధ్యక్షులు శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, గాజుల రాహుల్, ఉపాధ్యక్షులు మహేష్, సెక్రటరీ వేణు, అడ్వకేట్ జయకృష్ణగౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలు సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి



## శ్రీ నల్ల పోచమ్మ తల్లి కటాక్షం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి

## శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొన్న పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, మే 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవస్థానం నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక నాయకులతో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అమ్మ వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ గా రాచమల్ల బిక్షపతి గౌడ్, సభ్యులు గా కవలి పండు, ఎం. రమేష్, పేరుమండ్ల నర్సింగ్ రావు, నోముల బాబు రావు, మెట్టు వినోద కి శుభాకాంక్షలు తెలియజేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి..ఆలయాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, శేఖర్ గౌడ్, తూము సంతోష్ పటేల్, సునీల్ యాదవ్, గాజుల మహేష్ గౌడ్, సప్పిడి భాస్కర్, సత్యనారాయణ, గజానంద్ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 60 మంది లబ్ధిదారులకు గాను, 24 లక్షల 59 వేల రూపాయల విలువైన చెక్కులను, మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా రామదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మార్కెట్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# క్రైమ్ మిర్రర్

## ఎడిటోరియల్

4

మంగళవారం

26-5-2026

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్ధకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజారానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో

# కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్–జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్దాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్దాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది.

**ఆకాశంలో స్వాతి నక్షత్రం వెలిగే రోజు, ఆ పావన నక్షత్రపు స్పర్శతో భూమిపై పడే వర్షపు చినుకు అది సాధారణమైన నీటి బిందువు కాదు. ఆ చినుకు సముద్రంలోని శుక్తిలో పడితే ముత్యంగా మారుతుందని మన పూర్వీకులు చెప్పారు. ఆ ఒక్క చినుకులో ఎంత సంభావ్యత దాగి ఉందో అదే విధంగా, ఒక సున్నితమైన హృదయంలో ఎంత విలువైన మానవత్వం నిక్షిప్తమై ఉంటుందో, ఇప్పటి ఆధునిక సమాజం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**



# రాయిలాంటి మనసులు కాదు... ముత్యాల్లాంటి హృదయాలు కావాలి!

సున్నితత్వం బలహీనత అని ముద్ర వేయడం ఈ కాలంలో అతి సులభమైన పని అయిపోయింది. ఒకరు కన్నీళ్ళు పెట్టుకుంటే బలహీనుడు అనీ, మరొకరు ఇతరుల బాధకు మనసు ద్రవించిపోతే అతిగా ఆలోచిస్తున్నావు అనీ, ఇంకెవరైనా సమాజంలోని అన్యాయానికి గళమెత్తితే అతి సెన్సిటివ్ అని కొట్టిపారేయడం మనకు అలవాటైపోయింది. కానీ ఈ ఆధునిక అభిప్రాయం ఎంత తప్పో, ఎంత ప్రమాదకరమో లోతుగా ఆలోచిద్దాం.స్వాతి నక్షత్రం భారతీయ జ్యోతిష్యంలో అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఆ నక్షత్రపు ప్రభావంలో పడే వర్షపు చినుకు వేర్వేరు చోట్ల వేర్వేరు రూపాలు తీసుకుంటుందని ఒక పురాతన విశ్వాసం ఉంది. అది శుక్తిలో పడితే ముత్యమవుతుంది, వెదురు కణుపులో పడితే వెదురు పాలవుతుంది, పాము పడగపై పడితే విషమవుతుంది కానీ ఆ చినుకు మాత్రం అన్నిచోట్లా ఒకే విధంగా, నిర్మలంగా, సున్నితంగా పడుతుంది. తన స్వచ్ఛతను మార్చుకోదు.ఈ తత్వమే సున్నితత్వానికి నిలువెత్తు అద్దం పడుతుంది. సున్నితమైన హృదయం ఎక్కడ ఉన్నా అదే మాదిరి స్పందిస్తుంది ఇతరుల సంతోషానికి వెలిగిపోతుంది, ఇతరుల బాధకు కరిగిపోతుంది. పరిసరాల కఠినత్వం ఎలా ఉన్నా తన అంతర్గత నైతికతను కోల్పోదు. ఇది బలహీనత కాదు, ఇది మానవజాతికి దక్కిన ఒక సహజ మానవ సంపద.లోకాన్ని మార్చిన మహనీయులందరూ అసాధారణ సున్నితత్వం కలిగినవారే అనేది చరిత్ర నిరూపించిన సత్యం. మహాత్మా గాంధీజీ ఒక రైలు పెట్టె నుండి నెట్టివేతకు గురైనప్పుడు ఆ అవమానాన్ని వ్యక్తిగతంగా మాత్రమే తీసుకోలేదు. ఒక కోటి మంది నల్లవారు, ఒక వందకోట్ల భారతీయులు అనుభవిస్తున్న అవమానం అది అని ఆయన హృదయం తీవ్రంగా స్పందించింది. ఆ సున్నితత్వమే ఆ తర్వాత కాలంలో సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన సత్యాగ్రహానికి అసలైన బీజమైంది.స్వాతంత్ర్య సమరంలో తన ప్రాణాలను అర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అడవి తల్లి ఏడుపును, గిరిజన తల్లుల ఆవేదనను తన హృదయంలో అనుభవించాడు. ఆ సున్నితత్వం బలహీనత అయి ఉంటే అతడు రాజమహేంద్రవరంలో పుట్టి, ఏదో ఒక సురక్షితమైన జీవితం గడిపేవాడు. కానీ ఆ మనసు ఇతరుల బాధకు కరిగిపోయే ఆ మహోన్నత మనసు అతణ్ణి అడవులకు నడిపించింది, మన్యం విప్లవ జ్వాలగా చరిత్ర పుటల్లో నిలబెట్టింది.సున్నితత్వం అంటే మరొకరి ఆనందంలో పాలు పంచుకోగలగడం, మరొకరి దుఃఖంలో నిజంగా బాధపడగలగడం, అన్యాయం జరుగుతున్నప్పుడు మనసు తల్లడిల్లడం ఇవన్నీ కలిసిన ఒక గొప్ప మానవ లక్షణం.

ఇది కేవలం తాత్కాలిక భావోద్వేగం మాత్రమే కాదు, ఇది ఒక నైతిక మేల్కొలుపు కూడా. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని మరింత మెరుగ్గా మార్చాలనే తపనకు ఇదే మూలాధారం.

మన తెలుగు సాహిత్యంలో ఇందుకు అద్భుతమైన ఉదాహరణలు కనిపిస్తాయి. శ్రీకృష్ణదేవరాయలు "అముక్తమాల్యద" రాస్తూ, గోదాదేవి ప్రేమ వేదనను ఎంత లోతుగా అనుభవించాడో తెలుసు? ఆ కవిత్వంలో నిండిన సున్నితత్వం ఆయన్ను కేవలం ఒక సామ్రాజ్య చక్రవర్తిగానే కాకుండా, కాలం దాటి నిలిచిన మహాకవిగా నిలబెట్టింది. పోతన రాసిన భాగవతం "పలికెడిది భాగవతమట, పలికించెడి వాడు రామభద్రుండట" అనే ఆ వాక్యంలో ఎంత వినమ్రత, ఎంత సున్నితత్వం ఉందో చూడండి. అది పోతన బలహీనత కాదు, అది ఆయన ఆత్మ శక్తి.ఈనాటి కార్పొరేట్, పోటీ ప్రపంచంలో కఠినంగా ఉండు, లేకుంటే చిత్తుగా మారతావు అనే నినాదం బాగా ప్రచారమైంది. సెన్సిటివ్ అయిపోకు , ఎక్కువగా ఆలోచించకు,మనసు రాయిలా ఉంచుకో ఇవి మనం మన పిల్లలకు, యువతకు రోజువారీగా నేర్పుతున్న తప్పుడు పాఠాలు. ఇవి నేర్చుకున్న వారు తమ మనసులో ఉన్న సహజ సున్నితత్వాన్ని ఒక పెద్ద లోపంగా భావించి, దాన్ని లోపలే అణచివేసి దాచుకోవడానికి ప్రయత్నిస్తారు. ఇది సమాజానికి ఒక మహా విషాదం.ఒక వైద్యుడు రోగి బాధకు స్పందించకుంటే మంచి వైద్యుడు అవుతాడా? ఒక ఉపాధ్యాయుడు విద్యార్థుల అవగాహన లేమికి మనసు పడకుంటే మంచి గురువు అవుతాడా? ఒక న్యాయమూర్తి పేద నిర్దోషి బాధను హృదయంలో అనుభవించకుంటే నిజమైన న్యాయం ఇవ్వగలడా? ఏ రంగంలో చూసినా మానవీయ సున్నితత్వం లేకుండా నిజమైన శ్రేష్ఠత, నైపుణ్యం సాధ్యపడవు.

సున్నితత్వం మరియు బలం పరస్పర వ్యతిరేకాలు కాదు. వాటి మధ్య వైరుధ్యమే లేదు. నిజానికి, సున్నితత్వం ఉన్నవారే నిజమైన ధైర్యం చూపగలుగుతారు. ఎందుకంటే ఇతరుల బాధను తమ సొంత బాధగా అనుభవించేవారే, ఆ బాధకు వ్యతిరేకంగా, అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడటానికి సమాజంలో అందరికంటే ముందుగా ముందుకు వస్తారు.స్వాతి వర్షపు చినుకు చాలా సున్నితంగా పడుతుంది. కానీ ఆ చినుకే కాలక్రమేణా కఠినమైన రాతిని కోసి నీటి సెలయేరుగా తయారవుతుంది. చినుకు చినుకు కలిసి మహా నది అవుతుంది, నదులు కలిసి సముద్రమవుతాయి. సున్నితత్వం అలాంటిదే అది ప్రారంభంలో చాలా చిన్నదిగా, సుకుమారంగా కావచ్చు, కానీ దాని సామాజిక శక్తి అపారమైనది, తిరుగులేనిది.ఒక తల్లి తన పసికందు చిన్న ఏడుపుకు తక్షణం నిద్ర నుండి మేల్కొంటుంది. ఆ తల్లి బలహీనురాలా? ఒక మిత్రుడు తన స్నేహితుని కష్టానికి రాత్రంతా మేల్కొని సహాయపడతాడు. అతడు అసమర్థుడా? ఒక రచయిత్రి సమాజంలో అణగారిన స్త్రీల కష్టాలు చదివి కన్నీళ్ళతో కలం పట్టుకుంటుంది ఆమె బలహీనురాలా? కచ్చితంగా కాదు! వీళ్ళందరూ ఈ కఠిన ప్రపంచాన్ని నిరంతరం మెరుగుపరిచే శక్తులు.ముత్యం ఏ పరిస్థితుల్లో పుడుతుందో తెలుసా? శుక్తిలోకి ఒక ఇసుక రేణువు చొరబడినప్పుడు అది శుక్తికి ఎంతో కష్టమనిపిస్తుంది, అది ఒక నిరంతర వేదన. ఆ వేదనకు స్పందిస్తూ శుక్తి తన అంతరంగ స్రావాలతో ఆ ఇసుక రేణువుని చుట్టుకుంటుంది, పొరపొరలుగా అల్లుతుంది. అలా వేదనను స్వీకరించి, దానిని రూపాంతరం చేసే ఆ అద్భుతమైన ప్రక్రియలోనే ఒక అందమైన ముత్యం పుడుతుంది.అదే విధంగా, సున్నితమైన హృదయాలు జీవితంలోని కష్టాలను, ఇతరుల బాధలను లోపలికి తీసుకొని వాటిని అనుభవించి ఆ అనుభవం నుండి అద్భుతమైన కళను, సాహిత్యాన్ని, సామాజిక మార్పును, న్యాయాన్ని సృష్టిస్తాయి. ఈ ప్రపంచంలో మనం చూసే ప్రతి గొప్ప సాహిత్య రచన, ప్రతి అద్భుతమైన సంగీత స్వరం, ప్రతి విప్లవాత్మక సామాజిక మార్పు ఒక సున్నితమైన హృదయం యొక్క లోతైన బాధ మరియు నిర్మలమైన ప్రేమ నుండే పుట్టాయి.ఇప్పుడు మనందరిపై ఒక ముఖ్యమైన సామాజిక బాధ్యత ఉంది. మన పిల్లలకు మనసు రాయిలా ఉంచుకో అని నేర్పడం వెంటనే మానాలి. బదులుగా నీ మనసు ఇతరుల కొరకు స్పందిస్తుంది అంటే నీలో మానవత్వం సజీవంగా ఉంది అది నీ అసలైన బలం అని గర్వంగా చెప్పాలి. తమ సున్నితత్వాన్ని లోపంగా భావించి దాచుకుంటున్న నేటి యువతకు నీ భావాలు నీ బలహీనత కాదు, అది సమాజంలో నీకున్న ప్రత్యేకత అని ధైర్యం చెప్పాలి.ఒక సున్నితమైన మనిషి ఉన్న ఇల్లు అది నిజమైన స్వర్గం. అక్కడ మాటలకు మనసు ఉంటుంది, నవ్వులకు నిజమైన ప్రేమ ఉంటుంది, కన్నీళ్ళకు తగిన గౌరవం ఉంటుంది. సున్నితత్వం ఉన్న సమాజం అది నిజమైన నాగరిక సమాజం. అక్కడ బలహీనులకు రక్షణ ఉంటుంది, అన్యాయానికి వ్యతిరేకత ఉంటుంది, మానవత్వానికి సింహాసనం ఉంటుంది.స్వాతి ముత్యపు జల్లులు ఈ భూమిపై పడినప్పుడు, అవి తమ సున్నితత్వాన్ని ఎప్పుడూ వదలుకోవు. అదే సున్నితత్వంతో శుక్తిలో చేరి అమూల్యమైన ముత్యంగా మారతాయి. మీరూ అలాంటి వారే మీలోని సున్నితత్వాన్ని బలహీనతగా భావించి ఎప్పుడూ కుంగిపోవద్దు. మీ హృదయం ఇతరుల కొరకు స్పందిస్తే, మీ కళ్ళు కరిగి చెమ్మగిల్లితే, మీ మనసు ఇతరుల బాధకు కరిగిపోతే ఇది మీలో ఉన్న మానవత్వం యొక్క స్వచ్ఛమైన గొంతు అని గ్రహించండి.ఆ అంతర్గత గొంతుని అణచివేయకండి. ఆ సున్నితత్వాన్ని ప్రాణంలా కాపాడుకోండి. ఎందుకంటే ఈ ప్రపంచానికి రాళ్ళలాంటి కఠినమైన మనుషులు అక్కర్లేదు ముత్యాల్లాంటి సున్నితమైన హృదయాలు కావాలి. స్వాతి చినుకులా స్వచ్ఛంగా, నిర్మలంగా, ప్రేమగా ఈ భూమిపై పడి, ఎక్కడ పడినా ముత్యంలా మెరవగలిగే సున్నితమైన మానవ హృదయాలే ఈ సమాజాన్ని అందంగా, నివాసయోగ్యంగా, మానవీయంగా మారుస్తాయి.సున్నితత్వం బలహీనత కాదు అది ఒక గొప్ప మానవ విలువ. అది ప్రకృతి ఇచ్చిన ఒక వరం. అది మీ అసలైన గొప్పతనం.స్వాతి చినుకు వలె నిర్మలంగా, ముత్యమువలె విలువగా మీ సున్నితమైన హృదయం ఈ సృష్టికి సరికొత్త వెలుగు చూపాలి.



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# అడిగినంత ఇచ్చుకో.....తెచ్చింది అమ్ముకో.......!

## (క్రైమ్ మిర్రర్ ఎఫెక్ట్)

**క్రైమ్ మిర్రర్ కథనానికి స్పందించిన అధికారులు...!**

**తుక్కుగూడ ప్రధాన రోడ్డును,బస్ స్టాండును ఆక్రమించి షాపులు ఏర్పాటు..**

**ప్రయాణికులను ఇబ్బందులు పెడుతున్న వ్యాపారులు**

**అక్రమంగా పెట్టిన షాపులను తొలగించిన ట్రాఫిక్ పోలీసులు**

**ట్రాఫిక్ పోలీసులను అభినందించిన ప్రయాణికులు**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది.**

మహేశ్వరం ప్రతినిధి ( క్రైమ్ మిర్రర్): గత కొన్ని రోజులుగా తుక్కుగూడ ప్రధాన రోడ్డులో, బస్ స్టాండులో కొంతమంది చిరు వ్యాపారులు షాపులు పెట్టడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘటన క్రైమ్ మిర్రర్ ప్రతినిధి గమనించి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల సమస్యలను వార్త రూపంలో అధికారులకు తెలిసేలా ప్రచురించడంతో....అధికారులు , ట్రాఫిక్ పోలీసులు స్పందించి.. ప్రయాణికులు ,వాహనదారులు పడుతున్న







ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని సోమవారం బస్ స్టాండులో బస్సులు రాకుండా తై బజార్ నిర్వాహకులు బట్టలు అమ్ముకునే వారికి స్థలాన్ని ఇవ్వడంతో బస్ ప్రాంగణం పూర్తిగా బట్టల షాపులతో ఉండటం వలన హైదరాబాద్ వైపు వెళ్ళే బస్సులు రోడ్డుపైనే పడడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు, కిలో మీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది. బట్టల షాపుల వల్లదగ్గర ఒక్కో షాపుకు 500 నుండి 1000 రూపాయలు వసూళ్లు చేసుకొని డబ్బులు దండుకుంటున్నారు.అసలు వారికి అడిగే హక్కు లేదు. కాని దౌర్జన్యంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం వెళ్లే ప్రధాన రోడ్డుపై ఫుట్పాత్లను ఆక్రమించి షాపులు పెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. షాపులు పెట్టడం వల్ల కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ జామ్ అవుతుంది వాహనదారులు పడుతున్న బాధలు ఇంత అంతా కాదు వీటన్నిటిని ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన క్రైమ్ మిర్రర్ దినపత్రిక. అధికారులు స్పందించి తక్కువ కూడా ప్రధాన రోడ్లపై పుట్టపాతులపై తోపుడుబండ్లను షాపులను పెట్టిన వాటిని తొలగించి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా సదుపాయం కల్పించిన పోలీసులకు వాహనదారులు అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సమర్ధుడా..?

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు వెలిబుచ్చిన అభిప్రాయం సమంజసమేనా!

**ఆత్మకూరు(ఎం),మే25/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి సమర్థుడు, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుడు, ప్రజల మధ్య నిత్యం ఉండే యోధుడు ఎవరైనా ఉన్నారంటే అది చామల కిరణ్ కుమార్ రెడ్డి అని కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు భావిస్తున్నారు.యూత్ కాంగ్రెస్, స్థాయి నుంచి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి, కష్టపడుతూ ప్రజల సమస్యలపై పోరాడిన నాయకుడిగా ఎదిగిన చామల కిరణ్ కుమార్ రెడ్డి నేడు కేవలం భువనగిరికే పరిమితం కాకుండా రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రజానాయకుడిగా నిలిచారు. “ఎంపీ అంటే ఢిల్లీకి మాత్రమే కాదు గల్లీలో ఉన్న సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉండాలి” అనే కొత్త నిర్వచనాన్ని తీసుకొచ్చిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు.ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామస్థాయి సమస్యలను స్వయంగా వింటూ పరిష్కార దిశగా కృషి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి భువనగిరి పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా నిరంతరం శ్రమిస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి,అక్రమాలను ప్రతిపక్ష నాయకుడిగా ధైర్యంగా ప్రశ్నించిన నాయకుడు కూడా




చామల కిరణ్ కుమార్ రెడ్డియే. టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు నిజాలు తెలియజేశారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ లాఠీ దెబ్బలు కూడా తిన్న నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఆయన పోషించిన పాత్రను కార్యకర్తలు ఎప్పటికీ మరిచిపోలేరు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అర్థం లేని ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇస్తూ,వారు చేసిన అక్రమాలు,అవినీతి వ్యవహారాలను ప్రజలకు తెలియజేస్తున్నారు.అదే సమయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు,అవినీతి అంశాలను కూడా ధైర్యంగా ప్రశ్నిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు.ప్రతి కార్యకర్తకు,ప్రతి పేద కుటుంబానికి,ప్రతి గ్రామానికి చేరువై పనిచేస్తున్న నాయకుడిగా ఆయన పేరు సంపాదించారు.ముఖ్యంగా ప్రస్తుత యువతలో కాంగ్రెస్ పార్టీపై ఆకర్షణ పెంచుతూ, యూత్‌కు చేరువైన నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారు. యువత ఆలోచనలకు దగ్గరగా ఉంటూ పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్న నాయకుడు ఆయన.అలాంటి ప్రజానాయకుడైన చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తే పార్టీ మరింత బలోపేతం కావడమే కాకుండా,కార్యకర్తలకు కొత్త ఉత్సాహం,యువతకు స్ఫూర్తి, ప్రజలకు మరింత నమ్మకం కలుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి.పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తూ,ప్రతి బాధ్యతను విజయవంతంగా నిర్వహించే సమర్థ నాయకుడిగా,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురాగల సామర్థ్యం ఉన్న నాయకుడు అంటే అది చామల కిరణ్ కుమార్ రెడ్డినని ప్రజలు, కార్యకర్తలు విశ్వసిస్తున్నారు.

# గండిపేట ప్రభుత్వ భూములపై నైకిలీ జీవోల తయారీ

### నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

గండిపేట(క్రైం మిర్రర్): గండిపేట ప్రభుత్వ భూములపై కొంత మంది పేర్లపై క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ నకిలీ జీవోలు తయారు చేసిన వారిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గండిపేట గ్రామం సర్వే నెంబర్ 18లోని ప్రభుత్వ భూమిని కొంత మంది వ్యక్తుల పేర్లపై క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ నకిలీ జీవోలు తయారు చేసి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. కాముని నాగేశ్వరరావు, నిమ్మల రామస్వామిగౌడ్, నిమ్మల రాజేష్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, గరేళ మంగ పేరిట నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు ప్రచారంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. 1954--55 ఖాస్రా పహాణి, రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నెంబర్ 18లోని మొత్తం 104--25 గుంటల భూమి సర్కారీ కంచా/పోరంబోకు కంచాగా నమోదై ప్రభుత్వ భూమిగా ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే నకిలీ జీవోలలో పేర్కొన్న తహసీల్దార్ లెటర్, జిల్లా కలెక్టర్ రిపోర్టు లెటర్ వంటి రికార్డులు సంబంధిత కార్యాలయాలలో లేవని విచారణలో బయటపడిందన్నారు. ప్రభుత్వ భూములపై తప్పుడు పత్రాలు సృష్టించి ప్రజల్లో గందరోళం కలిగించడం, వివాదాలు సృష్టించడ, అక్రమ ఆక్రమణలకు ప్రయత్నించడం వంటి అంశాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వ పత్రాలను నకిలీగా సృష్టించడం, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని ప్రజలకు హెచ్చరిస్తున్నామన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, అనుమానాస్పద సమాచారంపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# బాలానగర్‌లో ఘోర ప్రమాదం

### మ్యాన్‌హోల్‌లో దిగి దినసరి కూలి మృతి!



**బాలానగర్, మే 25 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పారిశ్రామికవాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. డ్రైనేజీ క్లీనింగ్ కోసం మ్యాన్‌హోల్‌లోకి దిగిన ఓ దినసరి కార్మికుడు ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. బాలానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫతేనగర్‌కు చెందిన వల్లపు నరసింహ (43) అనే వ్యక్తి బాలానగర్ లేబర్ అడ్డాలో దినసరి కూలీగా పనిచేస్తుంటాడు. అయితే, నిబంధనల ప్రకారం జీహెచ్ఎంసీ సిబ్బంది మినహా ఇతరులు ఎవరూ డ్రైనేజీలు క్లీన్ చేయడానికి వీల్లేదు. కానీ, ‘వీర్ కెమి ఆగ్రోమాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్’ సంస్థకు చెందిన కాంట్రాక్టర్ బలవంతం చేయడంతో నరసింహ ఎలాంటి రక్షణ కవచాలు లేకుండా మ్యాన్‌హోల్‌లోకి దిగాడు. లోపల ఉన్న విషవాయువులు, ఊబి కారణంగా నరసింహ క్షణాల్లో స్పృహ కోల్పోయాడు. గమనించిన స్థానికులు అతడిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఊపిరాడక నరసింహ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కాంట్రాక్టర్, కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే తమకు అండగా ఉండాల్సిన వ్యక్తి దూరమయ్యాడంటూ నరసింహ భార్య లక్ష్మి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# గోవులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రమేష్ రెడ్డి



**కూకట్ పల్లి, మే 25 (క్రైమ్ మిర్రర్) :** ముక్కోటి దేవతలు నివాసముండే గోవులను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి అన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ గోవులను భక్తితో పూజించి, గోవుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా బక్రీద్ పండుగ సందర్భంగా శాంతియుతంగా, సామరస్యంగా ఐక్యతతో పండుగ జరుపుకోవాలని సూచించారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి లో పోలీస్ సిబ్బంది గోవులను రక్షించడానికి శాయ శక్తుల కృషి చేయుచున్నారని తెలిపారు. మన ప్రాంతంలో గోవులను పోషించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటికి విశాలమైన ప్రదేశాలు లేవని, మంచినీటికి, గడ్డికి, పశుగ్రాసానికి ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. పట్టణ ప్రాంతంలో గోశాలలకు సరైన ప్రదేశాలు లేక ఇబ్బందులు ఉన్నాయని, పల్లె ప్రాంతంలో గోశాలలు నిర్మించి వాటిని సమరక్షించాలని పురేందర్ రెడ్డి తెలిపారు. ఈ అవకాశం కల్పించిన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కి, బాలానగర్ డిసిపి కి, కూకట్పల్లి ఏ సి పి కి, కూకట్ పల్లి సిఐ కి, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, యశ్వంత్, లక్ష్మీనారాయణ, జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కబీర్ కోహినూర్ సమ్మాన్‌కు విద్యాసాగర్ జామి ప్రసాదరావు ఎంపిక



**మందమర్రి టౌన్ మే 25 క్రైమ్ మిర్రర్:** మందమర్రి సింగరేణి కాలరీస్ పాఠశాల, కళ్యాణిఖనిలో సీనియర్ హిందీ పండితులుగా పనిచేస్తున్న విద్యాసాగర్న్ జామి ప్రసాదరావుకు జాతీయ ప్రతిష్టాత్మక “కబీర్ కోహినూర్ సమ్మాన్” అవార్డుకు ఎంపికయ్యారని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజస్థాన్‌కు చెందిన అఖిల్ భారతీయ కబీర్ మఠం సద్గురు కబీర్ ఆశ్రమ్ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 629వ కబీర్ జయంతి మహోత్సవంలో భాగంగా ఈ అవార్డును ప్రదానం చెయ్యనున్నారని తెలిపారు.జూన్28, 29, 2026న జరగనుండగా, హిందీ సాహిత్యానికి విశేష సేవలు అందించినందుకు గాను 5వ జాతీయ పురస్కారం “కబీర్ కోహినూర్” సమ్మాన్‌కు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు సూచించారు.అదేవిధంగా మహోత్సవ కార్యక్రమంలో విద్యా, సామాజిక అభివృద్ధికి తోడ్పడేలా విద్యాసాగర్న్ జామి ప్రసాదరావు సంపాదకత్వంలో వెలువడిన అనేక పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, సాహితీ ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి



**నిజాంపేట్, మే 25 (క్రైమ్ మిర్రర్):** ప్రగతి నగర్ కాకతీయ హిల్స్, అలెప్ సర్కిల్ వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా కాలనీవాసుల భద్రత కోసం వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని అల్లాడి మహేష్ గుప్తా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయ హిల్స్, అలెప్ సర్కిల్ ప్రాంతాలలో ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, వృద్ధులు భారీ ట్రాఫిక్ మధ్య ప్రాణాలను పణంగా పెట్టుకుని రోడ్లు దాటాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి, తక్షణమే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వుప్పల వంశీ కిషోర్ గుప్తా, పాంపాటి రాజేష్, సాయికిరణ్, నిజాం వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యం, ఆర్థిక సమస్యల కారణంగా ఓ వ్యక్తి ఫ్యాన్ కొక్కానికి ఉరేసుకొని ఆత్మహత్య

**బాలానగర్, మే 25 (క్రైమ్ మిర్రర్) :** అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సమస్యల కారణంగా ఓ వ్యక్తి ఫ్యాన్ కుక్కయానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సిఐ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పట్వారి ఎన్‌క్లేవ్ లో నివాసముండే మని కృష్ణ రాజు (47) డ్రైవర్ గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. గత కొన్ని సంవత్సరాలుగా పక్షవాతం కారణంగా అనారోగ్యం బారిన పడిన అతను మానసికంగా కుంగిపోయాడు. డ్రైవర్గా విధులు నిర్వహించే పరిస్థితి లేక ఆర్థికంగా అప్పుల పాలయ్యాడు. దీంతో ఏం చేయాలో అర్థం కాక సోమవారం ఉదయం 3 గంటల సమయంలో పడక గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు వేలాడుతూ కుటుంబ సభ్యులకు కనిపించాడు. చుట్టుపక్కల వారి సహాయంతో అతని కుటుంబ సభ్యులు వేలాడుతున్న స్థితి నుండి కిందికి దింపారు. చికిత్స నిమిత్తం వెంటనే అంబులెన్స్ ద్వారా సూరారంలోని మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించగా అప్పటికే అతను మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. వెంటనే తమ్ముడు రాజుల మురళి బాలానగర్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకోగా తన సోదరుడు మానసిక కుంగుబాటుకు గురై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదుదారుడు పేర్కొన్నాడు.తన సోదరుడి మరణంపై తమకు ఎలాంటి అనుమానం లేదని కూడా ఫిర్యాదుదారుడు తెలిపాడు. అందువల్ల, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు అభ్యర్థించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణకు కట్టుబడి ఉంది

## టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, మే 25 (క్రైమ్ మిర్రర్) :** దేవాలయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ లక్ష్మికళ సినిమా హాల్ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా రాచమల్ల బిక్షపతి గౌడ్, కమిటీ సభ్యులుగా కావాలి పాండు, ఎం. రమేష్, మెట్టు వినోద్, పి. నర్సింగ్ రావు, నోముల బాబురావులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మాట్లాడిన బండి రమేష్ గతంలో చిన్న గుడిగా ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చిన మాజీ కౌన్సిలర్ తూము ఎల్లారావు ని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు గ్రామంలోని ప్రతి కుటుంబంపై ఉండి అందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధితో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆలయ కమిటీ బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆలయం అనేది కేవలం పూజలు జరిగే స్థలం మాత్రమే కాదని, అది మన సంస్కృతి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. అలాంటి పవిత్ర ఆలయ కమిటీ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన మీరు అందరూ గ్రామ ప్రజలను కలుపుకొని ఆలయ గౌరవాన్ని మరింత పెంచాలని సూచించారు. భక్తి భావంతో, సేవా దృక్పథంతో పనిచేస్తూ ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, దేవాలయాల పరిరక్షణ, ప్రజా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి కుటుంబానికి న్యాయం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని, అలాంటి పార్టీకి ప్రతి ఒక్కరూ బలంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, గాలి బాలాజీ, కోపిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, నియోజకవర్గ ఓబీసీ అధ్యక్షులు తూము సంతోష్, రాచమల్ల శేఖర్ గౌడ్ తదితరులతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# వడ దెబ్బ కు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)** మండల పరిధిలో లింగంపల్లి, మాచనపల్లి గ్రామపంచాయతీ లోని ఐకెపి కేంద్రాల్లో ఉన్న రైతులకు.కూలీలకు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిహెచ్ఓ చరణ్ నాయక్ మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు.గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా ఉండడం, ఫిట్స్ రావడం, పాక్షికంగా అపస్మారక స్టితి లోకి వెళ్ళడం జరుగుతుంది అని తెలిపారు. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పండ్ల రసాలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గూగులోత్ కోటేశ్, వెంకన్న, పంచాయతీ కార్యదర్శి రాజేష్,విజయకుమారి ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# యూరియాకు ప్రత్యామ్నాయాలు -యూరియాపై రైతులకు ఆందోళన అవసరంలేదు

## వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ జానయ్య



గండిపేట(క్రైం మిర్రర్): గత పది, పదిహేను సంవత్సరాల నుండి ఇతర ఎరువులతో పోలిస్తే యూరియా చౌకగా లభ్యమౌతున్నందువలన వివిధ పంటలలో యూరియా వాడకం ఇటీవల గణనీయంగా పెరిగింది. దీని వలన దిగుబడులో పెద్ద మార్పు లేనప్పటికీ ఇతర ఆరోగ్య, వాతావరణ సమస్యలకు అధిక యూరియా వాడకం ప్రధాన కారణమైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ యుద్ధ ప్రభావం వలన ఒకవేళ యూరియా సరఫరా తగ్గినట్లైతే దాని ప్రభావం పెద్దగా ఉండదని ఎందుకంటే రైతాంగానికి యూరియాకి ప్రత్యామ్నాయ మార్గాలు చాలా ఉన్నాయని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ జానయ్య తెలిపారు. యూరియా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొందరు దీనిపై చేసే దుష్ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా రైతులకు సలహా ఇచ్చారు. ఒకవేళ యూరియా సరఫరా రైతులు ఆశించినంత లభ్యం కానట్లైతే సుమారుగా అదే ధరలతో నానో యూరియా మార్కెట్లో కావలసినంత పరిమాణంలో అందుబాటులో ఉన్నదని ఆయన తెలిపారు. నానో యూరియా వాడకం వలన కూడా మొక్కలకు కావలసిన నత్రజని అందించటం వలన యూరియా వాడకం ద్వారా వచ్చే ఫలితాలే నానో యూరియా వలన వస్తాయని ఆయన తెలిపారు. అంతే కాకుండా భారత ప్రభుత్వంచే ధృవీకరించబడిన జీవన ఎరువులు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చాయని వాటిని కూడా యూరియాకి ప్రత్యామ్నాయంగా వాడవచ్చని ఆయన సలహా ఇచ్చారు. వీటితో పాటు పచ్చిరొట్ట విత్తనాలను రైతాంగం సేకరించి తొలకరి వర్షాలు రాగానే పొలాలలో చల్లి, విత్తిన 40 రోజులలో ఆయా పంటలను పొలంలో కలియదున్నినట్లైతే నేలలో సేంద్రియ కర్బనం పెరిగి నేల ఆరోగ్యం బాగుంటుందని ఆయన తెలిపారు. వీటితోపాటు పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్నినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం కొంచెం తగ్గే అవకాశం ఉన్నందున బోరు, బావులు మరియు చెరువుల క్రింద వరికి బదులు పప్పుదినుసులు లేదా నూనెగింజల పంటలతో పాటు ఇతర మెట్టపంటలు వేసుకున్నట్లైతే వాటికి యూరియా వాడకం పెద్దగా అవసరం ఉండదని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఈ సందర్భంగా రైతులు యూరియాకు ప్రత్యామ్నాయ పద్ధతులను అవలంబించాలని సలహా ఇచ్చారు. ఈ పరిస్థితులను ఒక సదవకాశంగా వాడుకుని పంట మార్పిడి వైపు రైతాంగం మొగ్గు చూపాలని తద్వారా ప్రజల ఆరోగ్యంతో పాటు రైతులకు కూడా ఆదాయం పెరుగుతుందని తెలిపారు.

# బక్రీద్ పండుగ సందర్భంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**బహదూర్‌పురా నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిలు**





**గండిపేట(క్రైం మిర్రర్):** బక్రీద్ పండుగ సందర్భంగా బహదూర్‌పురా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్, జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సోమవారం ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మీరాలం ఈద్గా, బహదూర్‌పురా నాలా, రామ్నస్‌పురా, చందులాల్ బారదారి స్పోర్ట్స్ కాంప్లెక్స్, జహనుమా, ఫలక్‌నుమా, ఇంజన్‌బౌలి ప్రాంతాల్లో పర్యటించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లు, పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను, రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు తదితర అంశాలను పరిశీలించి పనులు వేగంగా పూర్తి చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ పై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మీరాలం ఈద్గాలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే వారికీ ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలన్నారు. కుర్బానీ చేసిన జంతూ వ్యర్థాలను తరలించేందుకు అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక వాహనాలు, జెసిబిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నీ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్లు, బహదూర్ పురా, ఫలక్ నుమా సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి, షఫీ ఉల్లా, రాజేంద్రనగర్ జోన్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ శేషయ్య , డి ఈ లు , ఏఈలు, పారిశుధ్యశీ, వీధి దీపాలతో పాటు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): ప్రధాన రహదారులపై పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం పర్యావరణ ఇంజనీర్(ఈఈ) ఎం.వెంకట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గగన్‌పహాడ్, రాజేంద్రనగర్ ప్రాంతాలలో కొనసాగుతున్న తీవ్రమైన కాలుష్యం, రహదారులపై పేరుకుపోతున్న మట్టి, సిమెంట్ ధూళి కారణంగా ప్రతి రోజూ ప్రమాదాలు సంభిస్తున్నాయన్నారు. ప్రెటేజ్, కాల్పాత్తారు ప్రాజెక్ట్ సమీపంలో నిర్వహించబడుతున్న కాంక్రీట్ మిక్సింగ కార్యకలాపాల వల్ల స్థానిక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సిమెంట్ ధూళి, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం, రహదారులపై మట్టి పేరుకుపోవడం వంటి కారణాల వల్ల వాహనాదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇదే విషయాన్ని ఈఈకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆయన సానుకూలంగా స్పందించారని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా కాలుష్యానికి కారణమవుతున్న బ్యాటరీ కంపెనీపై కూడా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, ధనంజయ్‌రెడ్డి, రావి, పాపిరెడ్డి, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటేష్ తదితరులున్నారు.

# ప్రజల ఆరోగ్య శ్రేయస్సే మా ప్రధాన లక్ష్యం -సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్





**సంస్థాన్ నారాయణపురం,మే 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో "పల్లె దవాఖాన" ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పల్లె దవాఖానకు డాక్టర్ శారద వైద్యురాలిగా నియమించబడగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ రవీనా ఆసుపత్రిలో జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ,మాజీ సర్పంచ్ పదవీకాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామంలో బెల్ట్ షాపులను నిషేధించినందుకు గుర్తింపుగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ భవన నిర్మాణం చేపట్టబడిందన్నారు. అనంతరం ఈ భవనాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంగా వినియోగించగా, నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం అనంతరం ఖాళీగా ఉన్న ఈ భవనాన్ని ప్రస్తుత సర్పంచ్ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని పల్లె దవాఖానగా కేటాయించి ఈరోజు ప్రారంభించుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని గ్రామ సర్పంచ్ అన్నారు. మా గ్రామంలో ఉన్న పల్లె దవాఖానకు డాక్టర్ని కావాలని మేము విజ్ఞప్తి చేసిన వెంటనే మా గ్రామానికి వైద్యురాలిని నియమించిన వైద్యశాఖ అధికారులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముక్కెర్ల కవితా స్వామి యాదవ్, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మచారి,వార్డు సభ్యులు వంటల సువర్ణ, గణేష్ యాదవ్, సుర్వి వినోద్ గౌడ్, గుండు లింగస్వామి గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్, గోధుమగడ్డ భవాని లింగారెడ్డి, ఏఎన్ఎం ఆండాలు,ఆశా వర్కర్లు సుర్వి లావణ్య,డి.సరిత, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుర్వి అలివేలు,గ్రామ ప్రజలు అంతటి సురేష్ గౌడ్, సుర్వి రవి గౌడ్,సుర్వి కృష్ణ గౌడ్ అంతటి అంజయ్య గౌడ్ సుర్వి నరసింహ గౌడ్ అంతటి అంజయ్య గౌడ్ సురవి రామాంజనేయులు గౌడ్ గుండు జంగయ్య గౌడ్,సుర్వి వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశాం

## కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి కుంటుపడింది

## అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

## బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలు మంచినీరు అందిస్తాం

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, మే 25 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం సోమవారం ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ముందుగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి మంత్రిగా కేటీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గాన్ని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని, బాలానగర్, జేఎన్టీయూ, కైతలాపూర్ ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్పాస్ బ్రిడ్జ్ లు, మంచినీటికి ఇబ్బంది లేకుండా వాటర్ ట్యాంకులు, ఎస్టీపి ప్లాంట్లు, నూతన డ్రైనేజ్ వ్యవస్థ ఎక్కడికక్కడ ఓపెన్ జిమ్ములు, పార్కులు, ఇలా చెప్పుకుంటూ పోతే వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క అభివృద్ధి పని కూడా ముందుకు వెళ్లలేదని ఇంకా సిగ్గు లేకుండా బాలానగర్ ఫ్లైఓవర్, కైతలాపూర్ ఫ్లై ఓవర్లు మేము నిర్మించామని చెప్పడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఆనాడు నిధులు కొరత లేకుండా నెలకి 30 కోట్లు వరకు మంజూరు చేసేవారని కానీ నేడు రెండున్నర సంవత్సరాలు గడిచినా కూడా 25 కోట్లు కూడా నిధులు మంజూరు కావడం లేదని, దీంతో ఏమీ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆవేదన వ్యక్తం చేశారు. అబద్దపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ కు సంబంధించి ఓట్లు తొలగింపు ప్రక్రియలో అవకతవకలకు సంబంధించి ప్రజలకు అర్థమయ్యేటట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఓటు మీ హక్కు అంటూ ప్రజలకు ఓటు యొక్క ఆవశ్యకత వివరిస్తూ ఇంటికి ఎస్ఐఆర్ నమోదుకు సంబంధించి సంబంధిత అధికారి వచ్చినప్పుడు ఏ విధంగా వారికి వివరించాలి అన్నది కేటీఆర్ ప్రజలకు వివరించారు. అలాగే గతంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేస్తూ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ స్థానం మాధవరం కృష్ణారావు కి ఇచ్చారని, భవిష్యత్తులో కూడా లక్ష మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు అందరూ ఒకే తాటిపై ఉండి ముందుకు వెళ్లడం ఆదర్శంగా తీసుకోవాలని, కష్ట కాలంలో పార్టీకి అండగా ఉండే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని, భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఏ ఒక్క కార్యకర్తను కూడా ఇకమీదట వదిలిపెట్టేది లేదని వారందరినీ ఆదుకునే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని ప్రకటించారు. ఎవరైతే కష్టపడతారో, ప్రజల్లో ఉంటా రో వారికి కార్పొరేటర్ టికెట్టు కచ్చితంగా వస్తుందని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటలు విద్యుత్ ఏ విధంగా ఇచ్చాము.. 24 గంటలు మంచినీరు ఇచ్చే బాధ్యత కచ్చితంగా తీసుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయిన నిర్మించిందా అని ప్రశ్నించారు. ఒకవేళ నిర్మించినట్టు చూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్, శంబిపూర్ రాజు, గజ్జల నాగేష్, రాగిడి లక్ష్మారెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, పగుడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు, సెక్రెటరీలు, మహిళా నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం

## ఉద్యోగ భద్రతకు పూర్తి రక్షణ కల్పించాలని

## ఎస్ డబ్ల్యూ ఎఫ్( సిఐటియు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ డిమాండ్






గండిపేట(క్రైం మిర్రర్): ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని విలీనం చేసే ప్రక్రియలో కార్మికుల హక్కులు సంక్షేమ పథకాలు ఉద్యోగ భద్రతకు పూర్తి రక్షణ కల్పించాలని ఎస్ డబ్ల్యూ ఎఫ్( సిఐటియు ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపో ముందు సోమవారం నిర్వహించిన బుక్ లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం విలీనానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం కోరడంతో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ లో రెండు దఫాలుగా పర్యటించి అక్కడి కార్మికులు అధికారులను కలిసి సంస్థ పరిస్థితులను అధ్యయనం చేసి పూర్తి విశ్లేషణతో కూడిన బుక్ లెట్ ను రూపొందించామని తెలిపారు. విలీనంతో కార్మికులు కోల్పోయే హక్కులు సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగించాలని విలీనానికి సంబంధించిన బుక్ లెట్ లో పొందుపరిచామన్నారు. క్యాడర్ ఫిక్సేషన్ ప్రమోషన్లు ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలను విలీనాని కంటే ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కండక్ట్ 1963 రెగ్యులేషన్స్ ను పూర్తిగా మార్చాలని కోరారు. 2025 వేతన సవరణతోపాటు సంక్షేమ పథకాలు కొనసాగించాలని కోరారు.జూన్ 2లోపు అపరిష్కృత సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి విలీన ప్రకటన చేయాలన్నారు. కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించే విశ్లేషణాత్మకమైన ఈ బుక్ లెట్టును కార్మికులు చదవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.బుక్ లెట్ చదివి కార్మికులు వారి అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి,మహేందర్, అమరేందర్,డిపో కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చౌటుప్పల్,మే 25, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలకు సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

అనంతరం మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రహరీ గోడ నిర్మించే స్థల పరిశీలనతో పాటు, కస్తూర్బా కళాశాల భవనాన్ని కస్తూరిబా పాఠశాలలో వంటగది, డైనింగ్ హాలు, తరగతి గదులు, టాయిలెట్స్ ను పరిశీలించి విద్యార్థినులు ఇబ్బంది పడకుండా పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు తెలిపారు.ఇపుడు ఉన్న టాయిలెట్స్, స్నానపు గదులతో పాటు డ్రెస్సింగ్ రూమ్స్ కూడా ఉండాలని, వంటగది పక్కనే వంట సామాను స్టోర్ చేసే గది దాని పక్కనే డైనింగ్ హాల్ ఉండే విధంగా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు.కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి అవసరం ఉన్నదని, ప్రస్తుతం ఉన్న వాటితో పాటు చేయాల్సిన పనులకు సంబంధించిన జాబితా రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా డిఈఓ బిక్షపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కస్తూరిబా పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# అవినీతి కేసులు కేవలం వ్యక్తులపై చర్యలకే పరిమితం కాకుండా, వ్యవస్థలో సంస్కరణలకు దారితీయాలి

## సీతారం దూళిపాళ



**గండిపేట(క్రైం మిర్రర్):** అవినీతి కేసులు కేవలం వ్యక్తులపై చర్యలకే పరిమితం కాకుండా, వ్యవస్థలో సంస్కరణలకు దారితీయాల సీతారం దూళిపాళ అన్నారు. ఇటీవల అవినీతి నిరోధక శాఖ వరుసగా అవినీతి కేసులను వెలికితీస్తున్నప్పటికీ, వ్యవస్థ పనితీరులో పెద్దగా మార్పు కనిపించడం లేదన్నారు. దీనికి ప్రధాన కారణం విచారణలు సాధారణంగా ఒక వ్యక్తిపైనే కేంద్రీకృతమవుతున్నాయనే ప్రజాభిప్రాయం. గత ఏడాది జరిగిన రెండు ప్రధాన అవినీతి కేసులు అప్పటి నార్సింగి మున్సిపాలిటీ టీపీఓ కేసు, అప్పటి మణికొండ మున్సిపాలిటీ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కేసు ప్రజల్లో తీవ్రమైన ఆందోళనకు దారితీశాయన్నారు. ప్రత్యక్షంగా పట్టుబడిన అధికారులపై చర్యలు స్వాగతించదగినవే అయినప్పటికీ, ఇలాంటి భారీ స్థాయి అవినీతి ఇతరుల సహకారం, సమాచారం, నిర్లక్ష్యం లేదా మౌన మద్దతు లేకుండా జరగదనే బలమైన అభిప్రాయం ప్రజల్లో ఉందన్నారు. భవన అనుమతులు, పట్టణాభివృద్ధి, ప్రజా పనుల వంటి విభాగాల్లో ఫైళ్లు అనేక స్థాయిల్లో పరిశీలన, ఆమోదం పొందుతాయన్నారు. కాబట్టి విచారణలు కేవలం పట్టుబడిన అధికారులకే పరిమితం కాకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది పాత్ర, మధ్యవర్తులు, ఏజెంట్ల పాత్ర, కాంట్రాక్టర్లు, లబ్ధిదారుల సంబంధాలు, పర్యవేక్షణ, విజిలెన్స్ వ్యవస్థల వైఫల్యం, అక్రమ నిర్మాణాలు, అనధికార అనుమతులు, మున్సిపల్ పరిపాలన, ప్రజా పనుల విషయంలో అనేక స్థాయిల ప్రమేయం లేకుండా లేదా వ్యవస్థ వైఫల్యం లేకుండా అక్రమాలు జరగడం కష్టమేన్నారు. ఫైళ్ల కదలిక, ఆమోద ప్రక్రియ, ఆర్థిక లావాదేవీలు, అసమాన ఆస్తులు, మధ్యవర్తులు, కాంట్రాక్టర్ల పాత్ర, అంతర్గత పర్యవేక్షణ, విజిలెన్స్ వైఫల్యాలు, అవినీతి వెనుక ఉన్న మొత్తం వ్యవస్థను బయటపెట్టకుండా కొందరినే బలి పశువులుగా చూపించే పరిస్థితి కొనసాగుతుందన్నారు. ప్రతి స్థాయిలో నిజమైన బాధ్యత నిర్ధారణ జరిగినప్పుడే పాలనపై ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించబడుతుందన్నారు.

# విద్యార్థులకు అనుగుణంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో నిర్మించబోయే ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవనాలకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు..అనంతరం మునుగోడు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 62 లక్షల వ్యయంతో చేపట్టనున్న ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రహరీ గోడ నిర్మించే స్థల పరిశీలనతో పాటు, కస్తూర్బా కళాశాల భవనాన్ని కస్తూరిబా పాఠశాలలో వంటగది, డైనింగ్ హాలు, తరగతి గదులు, టాయిలెట్స్ ను పరిశీలించారు.విద్యార్థినులు ఇబ్బంది పడకుండా పలు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు తెలిపారు.ఇపుడు ఉన్న టాయిలెట్స్, స్నానపు గదులతో పాటు డ్రెస్సింగ్ రూమ్స్ కూడా ఉండాలని, వంటగది పక్కనే వంట సామాను స్టోర్ చేసే గది దాని పక్కనే డైనింగ్ హాల్ ఉండే విధంగా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు.కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సి అవసరం ఉన్నదని, ప్రస్తుతం ఉన్న వాటితో పాటు చేయాల్సిన పనులకు సంబంధించిన జాబితా రూపొందించాలని వ్యక్తిగత సిబ్బందికి ఆదేశించారు..నల్గొండ జిల్లా డిఈఓ బిక్షపతి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు,మాజీ డిసిసిబి చైర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటీ నారాయణ,, ఎంఈవో మల్లేశం,సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,బీమనపల్లి సైదులు,గ్రామస్థులు,మాజీ,ప్రస్తుత ప్రజాప్రతినిధులు, కస్తూరిబా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జక,ముదిరాజ్ కమ్యూనిటీ భవనాలను ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, మే 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ముదిరాజ్ ,రజక సంఘ కమ్యూనిటీ నూతన భవనాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి తో కలిసి సంస్థాన్ నారాయణపురం అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే వివిధ అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, నారాయణపురం వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో భారీ చేరికలు

## బీఆర్ఎస్‌కు షాక్.. నాగర్ గూడా గ్రామం నుంచి 100 మంది యువతీ యువకులు కమలం గూటికి

**క్రైమ్ మిర్రర్ చేవెళ్ల:** చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని షాబాద్ మండలం నాగర్ గూడా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు యువకులు, మహిళలు బీజేపీలో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. యువ నాయకుడు తాళ్ల నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువతీ యువకులు, మహిళలు భారతీయ జనతా పార్టీలో చేరగా, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్తగా చేరిన వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన తాళ్ల నవీన్ గౌడ్.. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి, రైతులకు ప్రోత్సాహం, మహిళల సాధికారత, గ్రామీణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తమను బీజేపీ వైపు ఆకర్షించాయని తెలిపారు. తాను మాత్రమే కాకుండా గ్రామంలోని అనేక మంది యువతీ యువకులు కూడా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో బీజేపీలో చేరుతున్నారని నవీన్ గౌడ్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో చేవెళ్ల నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, ప్రతి గ్రామంలో పార్టీని ప్రజలకు చేరువ చేస్తానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయానికి తన వంతు బాధ్యత పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. చేవెళ్ల ప్రాంతంలో ఇటీవల బీజేపీ కార్యకలాపాలు వేగం పుంజుకోవడంతో ఇతర పార్టీల నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు కమలం గూటికి




చేరుతున్నారని స్థానిక నాయకులు పేర్కొంటున్నారు. గ్రామ స్థాయిలో బీజేపీకి ప్రజాదరణ పెరుగుతోందని, యువత ఎక్కువగా పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ పెద్దలు మరియు భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని నాయకులు అభినందిస్తూ పార్టీ అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.



# ఇబ్రహీంనగర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'ఉమెన్స్ వీక్' వేడుకలు...!

### తల్లీదండ్రులకు వంటల పోటీలు

### జంక్ ఫుడ్‌తో ముప్పు: సూపర్వైజర్ జ్యోతి

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ అంగన్వాడీ కేంద్రంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఉమెన్స్ వీక్ (మహిళా వారోత్సవాల) ప్రోగ్రాం సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో స్థానికంగా లభించే కూరగాయలు, దినుసులతో తల్లులకు, తండ్రులకు ప్రత్యేకంగా వంటల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారు పోషక విలువలతో కూడిన పలు రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు.

**పోషకాహారంతోనే ఆరోగ్యం**

ఈ సందర్భంగా ఇబ్రహీంనగర్ సెక్టార్ సూపర్వైజర్ జ్యోతి, సర్పంచ్ సల్లూరి శోభన్ మాట్లాడుతూ.. స్థానికంగా దొరికే ఆహార పదార్థాలతోనే ఎలాంటి పోషక విలువలు ఉన్న వంటకాలను తయారు చేసుకోవచ్చో వివరించారు. గర్భవతులు, బాలింతలు, పిల్లలు నిత్యం పోషకాహారాన్ని తీసుకోవడం ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని తల్లులకు అవగాహన కల్పించారు."పిల్లలకు జంక్ ఫుడ్ పెట్టడం వల్ల కలిగే నష్టాలను తల్లిదండ్రులు గమనించాలి. వాటికి పిల్లలను దూరంగా ఉంచాలి. అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భవతులు, బాలింతలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి."

**సూపర్వైజర్ జ్యోతి, సర్పంచ్ శోభన్**

?ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలోని గర్భవతులకు వైద్య సిబ్బంది చేత రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఏఎన్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం కవిత రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యురాలు ఏలేటి లావణ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం పుష్ప, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రాధ, ఆయాలు, ఆశా కార్యకర్తలు, గ్రామ తల్లులు, తండ్రులు మరియు కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజం మార్పులను అర్థం చేసుకోవాలంటే అధ్యయనం తప్పనిసరి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు

### నేటి రాజకీయాల్లో యువత ప్రాధాన్యత చాలా ఎక్కువ సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్

### పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాల్సి స్టడీ సర్కిల్ కన్వీనర్ షేక్ బషీరుద్దీన్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సమాజ మార్పులను,రాజకీయాలను అర్థం చేసుకోవాలంటే అధ్యాయనం తప్పనిసరి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తమ్మినేని సుబ్బయ్య భవనంలో పాలేరు డివిజన్ స్టడీ సర్టిఫికెట్ కన్వీనర్ షేక్ బషీరుద్దీన్ అధ్యక్షతన జరిగిన స్టడీ సర్కిల్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులను, అంతర్జాతీయ జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకోవాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. అధ్యయనం కూడా మాక్సిస్టు దృక్పథంలో ఉండాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో యువత పాత్ర చాలా కీలకంగా ఉందని ఆయన అన్నారు. జంజి రాజకీయాలను మార్చాలని చైతన్యాన్ని అందించాలని ఆయన అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న మార్పులను గమనించాలని అనే సందర్భంగా గుర్తు చేశారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత పెట్రోల్ డీజిల్ ధరలు వెంట వెంటనే పిలుస్తున్నారని ప్రజల పైన భారాలు మోపుతున్నారని ఆయన ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్టడీ సర్కిల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు, మల్లెల సన్మంతరావు కొమ్ము శ్రీను నంద్ర ప్రసాద్ ఊరడి సుదర్శన్ రెడ్డి మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ వడ్లమూడి నాగేశ్వరరావు డివిజన్ కమిటీ సభ్యులు పెరుమళ్ళపల్లి మోహన్ రావు శీలం గురుమూర్తి ప్రతాప్రేణి వెంకటేశ్వర్లు బెల్లం లక్ష్మి దాసరి మహేందర్ బిక్కసాని గంగాధర్ ఏటుకూరి రామారావు నందిగామ కృష్ణ రవి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఎం.డి గౌస్ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు యజమానులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన గృహ వసతి కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అలాగే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాక ఫర్టిలైజర్ షాపును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

### కుల్కచర్లలో హాకీ ఫర్టిలైజర్ షాప్ ప్రారంభం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన హాక ఫర్టిలైజర్ షాపును రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్ సోదరుడు పాత్లావత్ శ్రీనివాస్ నాయక్ ఏర్పాటుచేసిన హాక ఫర్టిలైజర్ షాపును సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఫర్టిలైజర్లు రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని వారు సూచించారు. అనంతరం హాక ఫర్టిలైజర్ నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరమటి అంజిలయ్య, కృష్ణారెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, మహేష్ కుమార్, జిల్లా నాయకులు విఠల్ నాయక్, ముజాహిద్పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షర్పుదీన్, దళిత యువశక్తి యువజన సంఘం కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ వై రాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు సోమలింగం, సోషల్ మీడియా కన్వీనర్ పి భీంభాస్కర్, చిలిముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అహంకారంగా వ్యవహరిస్తే అధికారం దింపడం ఖాయం - బుగ్గవీటి సరళ

### పెన్షన్ ల కోసం పోటెత్తిన లబ్ధిదారులు....

### సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా...

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అర్హులైన కొత్త లబ్ధి దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం నూతన పెన్షన్ లు ఇవ్వాలని, పెన్షన్ ను 2016 రూపాయలు నుంచి 4016 రూపాయలు పెంచి ఇవ్వాలని, ఖమ్మం నగరంలో పెంచిన ఆస్తి పన్నులు వెంటనే తగ్గించాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేశారు. కొత్త లబ్ధి దారులకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని, ఎన్నికల హామీలు అమలుపరచాలని, ఖమ్మం నగర ప్రజలపై వేసిన ఇంటి టాక్స్ లు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది అర్హులు తమకు కొత్త పెన్షన్ లు ఇవ్వాలని కోరుతూ ధర్నా కు హాజరుఅయ్యారు ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా అధికారానికి దూరంగా వుండి, ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో మాత్రం ప్రజల పట్ల గత ప్రభుత్వ ఎలా వ్యవహరించిందో ఈ ప్రభుత్వం కూడా ప్రజల పట్ల అలాగే వుంటుంది అని, ఇలా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ఈ ప్రభుత్వాన్ని కూడా అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అహంకారంగా వుండి ప్రజా సంక్షేమం పట్ల ఉదాసీనత గా వుంటే తెలంగాణ ప్రజలు అధికారం దింపడం ఖాయం అని హెచ్చరించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు ఫలితంగా సగటు



మనిషి జీవితం రోజు రోజుకు ఆర్థిక దిగ్బంధం లోకి వెళ్లి అప్పులు పాలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి రోజూ పెట్రోల్ డీజిల్, గ్యాస్ ధరలు మోడీ భవితవ్యం పెంచుతుంది అని విమర్శించారు. ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ 2000 రూపాయలు నుంచి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన వారికి నూతన పెన్షన్ లు ఇస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఎక్కడ లేని విధంగా ఖమ్మం నగర ప్రజలపై ఇంటి పన్నులు భారాలు వేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయివేటు సంస్థకు ఇచ్చి అడ్డగోలుగా ఇంటి టాక్స్ లు వేశారు అని దుయ్యబట్టారు. ఇంటి టాక్స్ లు తగ్గించకపోతే దశల వారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పింఛన్లు వెరిఫికేషన్ పేరుతో అర్హత వున్న తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్లకు ఒకే సారి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో అనేక ప్రజా సమస్యలపై జిల్లా మంత్రి, కమిషనర్ దృష్టి సారించాలి అని సరళ డిమాండ్ చేశారు. అనంతం డిప్యూటీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు యర్రా శ్రీనివాస రావు మెరుగు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు ఎం ఎ జబ్బార్ షేక్ మీరా సాహిబ్ దొంగల తిరుపతిరావు ఎస్.నవీన్ రెడ్డి బండారు రమేష్ ఎస్ కె నాగుల మీరా బోడపట్ల సుదర్శన్ ఉపేందర్ వజేనేపల్లి శ్రీనువాసురావు పి నాగసులోచన మాజీ కార్పొరేటర్లు ఎల్లంపల్లి వెంకట్రావు యర్రాగోపీ నాయకులు ప్రవీణ్ మధు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్ డే

## ప్రజల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎస్పీ పవార్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను, స్వయంగా స్వీకరించి పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది బాధితులు తమ సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, సివిల్, క్రిమినల్ అంశాలకు సంబంధించిన పిర్యాదులను ఎస్పీకి వినిపించారు. ప్రతి ఫిర్యాదును ఓర్పుతో విన్న ఎస్పీ పవార్, బాధితులకు చట్టపరంగా న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు వేగవంతమైన పరిష్కారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం పెరగాలంటే, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా విచారణ జరపాలని అన్నారు. బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వచ్చినప్పుడు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను సానుభూతితో వినాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో సమగ్రంగా విచారించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ పవార్ తెలిపారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్య రక్షణ

### మహిళా వారోత్సవాల్లో అదనపు కలెక్టర్ చంద్రయ్య





**మంచిర్యాల మే 25 (క్రైమ్ మిర్రర్):** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార అవగాహన, ఎగ్జిబిషన్ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తదితర అధికారులు పాల్గొన్నారు. మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారం కీలకమని చంద్రయ్య పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. ఎగ్జిబిషన్‌లో తక్కువ ఖర్చుతో లభించే పౌష్టికాహార పదార్థాలు, మిల్లెట్స్ ఆధారిత వంటకాలను ప్రదర్శించారు. గర్భిణీలు, బాలింతలకు సమతుల్య ఆహారం, రక్తహీనత నివారణ, ఆహార వైవిధ్యంపై అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు అనీమియా పరీక్షలు నిర్వహించి జాగ్రత్తలను సూచించారు. అనంతరం కమ్యూనిటీ న్యూట్రిషన్ ప్రతిజ్ఞ చేయించారు. తల్లిదండ్రులు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లతో పౌష్టికాహార వంటకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, గర్భిణీలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల పరిధిలోని మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మార్చాల గ్రామంలో సోమవారం మహిళ సమైక్య భవనానికి సర్పంచ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిజాముద్దీన్, ఏ ఈ, ఏపీఎం, సీసీ, మహిళా సంఘం సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలి

### మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మహిళలు జంక్ ఫుడ్ కు దూరంగా ఉంటూ పోషక పదార్థాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని కల్వకుర్తి మండలం మార్చల గ్రామ సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి సూచించారు. సోమవారం మార్చల ఉన్నత పాఠశాలలో మహిళా ఆరోగ్య వారోత్సవాల్లో నిర్వహించారు. సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి, అంగన్వాడీ టీచర్ తో కలిసి బాలింతలకు పోషకాల గురించి ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ నిజాముద్దీన్, ప్రధానోపాధ్యాయులు చిరంజీవి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు కిషోర్, అంగన్వాడీ సిబ్బంది,ఆశవర్కర్ కార్యకర్తలతో పాటు మహిళలు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలున్నా వృద్ధురాలి భూమికి రిజిస్ట్రేషన్ నిరాకరణ

**గట్టుప్పల్ తహశీల్దార్, ఆర్‌డీఓ తీరుపై నల్గొండ కలెక్టరేట్ ముందర బాధితుల నిరసన!**




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** జిల్లాలోని గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన, 70 ఏళ్ల వృద్ధురాలు భీమనపల్లి ఎల్లమ్మకు సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్ విషయంలో, స్థానిక రెవెన్యూ, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, హైకోర్టు ఉత్తర్వులను సైతం బేఖాతరు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూమికి సంబంధించిన అన్ని రకాల చట్టబద్ధమైన పత్రాలు---సేల్ డీడ్, వన్.బి రికార్డు, అమెండ్‌మెంట్, ఈసీ క్లియరెన్స్, పట్టాదార్ పాస్ బుక్ పక్కాగా ఆమె పేరు మీదే ఉన్నప్పటికీ, గట్టుప్పల్ తహశీల్దార్, చండూరు ఆర్‌డీఓ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీలు గత రెండేళ్లుగా సామాన్యురాలైన, ఆ తల్లిని ఆఫీసుల చుట్టూ తిప్పుతూ తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారని బాధితులు ధ్వజమెత్తారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ నిమిత్తం మార్టిగేజ్ అయిన ఈ భూమిని, ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో విడుదల చేయాలంటూ, బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, రిలీజ్ చేయాలని కోర్టు ఆదేశించింది. తదనంతరం, కలెక్టర్ ఆదేశాల మేరకు 15జులై 2024న రిజిస్టర్డ్ మార్టిగేజ్, రీ-కన్వేయన్స్ డాక్యుమెంట్ నెం.307/2024 (కోర్టు ఆర్డర్‌లో పేర్కొన్న విధంగా, 310/2024 ద్వారా భూమిని మార్టిగేజ్ నుండి పూర్తిగా విముక్తి చేస్తూ, అధికారికంగా పత్రాలు విడుదలయ్యాయి. ఆ తర్వాత వృద్ధురాలు తన భూమిని భీమనపల్లి రాజు, భీమనపల్లి సైదులు పేరిట విక్రయించేందుకు స్లాట్ బుక్ చేసుకుని, అవసరమైన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో 10 వేల 39 రూపాయలు చొప్పున చలాన్లు కూడా ప్రభుత్వానికి చెల్లించారు. అయినప్పటికీ, ఎస్సీ కార్పొరేషన్ నుండి మళ్లీ 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' కావాలంటూ అధికారులు రిజిస్ట్రేషన్‌ను నిలిపివేశారు. దీనిపై బాధితులు తిరిగి హైకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ కె. శరత్ స్పష్టమైన తీర్పునిస్తూ...లోన్ పూర్తయి మార్టిగేజ్ రిలీజ్ అయ్యాక ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎలాంటి ఎన్‌ఓసీ అవసరం లేదని, తహశీల్దార్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఎలాంటి అభ్యంతరాలు పెట్టకుండా, వెంటనే డాక్యుమెంట్లను రిజిస్టర్ చేసి విడుదల చేయాలని ఆదేశించారు. కోర్టు సర్వోన్నత తీర్పులు, ప్రభుత్వ పక్కా రికార్డులు కళ్లముందున్నా గట్టుప్పల్ తహసీల్దార్, చండూరు ఆర్డీవో, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు ఎన్‌ఓసీ పేరుతో, కాలయాపన చేస్తూ అరాచకానికి పాల్పడుతున్నారని మండిపడుతూ, బాధితురాలి కుటుంబ సభ్యులు భీమనపల్లి రాజు, సుకన్య లీగల్ కాగితాలతో నల్గొండ కలెక్టరేట్ ముందు, శాంతియుత నిరసనకు దిగారు. జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయించాలని, లేనిపక్షంలో బాధ్యులైన అధికారులందరిపై హైకోర్టులో 'కోర్టు ధిక్కరణ కేసుతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని బాధితులు హెచ్చరించారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులు సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి ల ఆధ్వర్యములో అందజేశారు..గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడడమే లక్ష్యం అన్నారు.వార్డు సభ్యులు,గ్రామస్థులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో ఈదురుగాలుల బీభత్సం

### వట్టిపల్లిలో ఎగిరిపోయిన ఇంటి పైకప్పు రేకులు.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని వట్టిపల్లి గ్రామంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. గ్రామానికి చెందిన శిరసవాడ చెన్నయ్య అనే వ్యక్తి ఇంటి పైకప్పు రేకులు, ఈదురు గాలుల ధాటికి విరిగి గాల్లోకి ఎగిరిపోయాయి. అదృష్టవశాత్తూ కుటుంబ సభ్యులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో, పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇంటి పైకప్పు కొట్టుకుపోవడంతో, ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల పాలవుతోంది. ఈ నేపథ్యంలో, సర్వస్వం కోల్పోయి వీధిన పడిన చెన్నయ్య కుటుంబాన్ని, ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఆర్థికంగా ఆదుకోవాలని వట్టిపల్లి గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

# మునుగోడులో సంఘబంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన

### సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్



**మునుగోడు క్రైమ్ మిర్రర్, మే 25:** మునుగోడు మండల కేంద్రంలోని 2వ వార్డులో మహిళా సంఘాల బలోపేతానికి ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన సంఘబంధం కార్యాలయ భవన నిర్మాణ పనులకు సోమవారం స్థానిక సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ సంబంధిత అధికారులతో కలిసి పూజలు నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. మహిళా సంఘాల నిర్వహణకు, వారి సమావేశాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భవన నిర్మాణాన్ని నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీసీ వసంత, ఏపీఎం గోసుల భాస్కర్, విఓఏలు (ఖాూ), స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ యొక్క ముఖ్య లక్ష్యం

### ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి

### మహిళా వారోత్సవాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: మహిళల సాధికారమే ప్రజా ప్రభుత్వము యొక్క ముఖ్య లక్షణమని వారికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన మహిళా వారోత్సవాల్లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలు ఏర్పాటు చేసిన వివిధ వంటకాల ప్రదర్శనను వీక్షించి,"సే నోటు జంక్ ఫుడ్" పై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని, సంప్రదాయ ఆహారాన్ని ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా, శిశు సంక్షేమం గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు.మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 26-5-2026

# బిజెపి నాయకులది రైతు భరోసా యాత్ర కాదు వారియొక్క ఉనికి గోస యాత్ర

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:బీజేపీ నాయకులు తమ రాజకీయ ఉనికి కోసం బస్సు యాత్రలు చేస్తూ రైతులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రైతుల పట్ల వారికి ఎలాంటి చిత్తశుద్ధి లేదని వారు చేసే యాత్ర రైతు కోస యాత్ర కాదని బిజెపి పార్టీ ఉనికి గోస అని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఎద్దేవ చేశారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ నాయకులు కుల్కచర్ల మార్కెట్ లో ధాన్యం కొనుగోళ్ల పరిశీలనకు వచ్చి ప్రభుత్వం పై చేసిన విమర్శలకు మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన పత్రికా సమావేశం నిర్వహించి ఖండించారు.మార్కెట్ యార్డ్‌కు వచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.రైతుల సమస్యలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం విధించిన 52 లక్షల మెట్రిక్ టన్నుల పరిమితిని తొలగించి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రధాన మంత్రి మోదీతో బీజేపీ నాయకులు హామీ ఇప్పించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎంత వరి పండించినా కొనుగోలు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని,ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి రూ.847 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని,రైతులకు వరిపై రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు.గతంలో లేని విధంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని.పరిగి ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కె.పి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ.587 కోట్ల నిధులు మంత్రి మండలి మంజూరు చేసింది అని గుర్తు వారు చేశారు.దాదాపు 3000 ఎకరాల భూసేకరణ చేపట్టి కృష్ణా నది, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంత చెరువులను నింపి రైతులకు సాగునీరు అందిస్తాం గతంలో ఖజ= ప్రతి ఎన్నికల సమయంలో ప్రాజెక్టుల పేరుతో హామీలు ఇచ్చి అమలు చేయలేదని వారు గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కాంగ్రెస్ పార్టీ సాగునీటి కోసం పోరాడిందని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఏకకాలంలో రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని వారు తెలిపారు. బీజేపీ పాలిత ఏ రాష్ట్రంలోనైనా ఇలాంటి రైతు అనుకూల నిర్ణయాలు తీసుకున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ఇవే కాకుండా ఉచిత బస్సు, రైతు భరోసా, ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షులు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ బుచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ఎర్రగొల్ల మాణెమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతిని ధులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



## 99 డేస్ ప్రజా పాలన -- బాబుల్‌రెడ్డి నగర్‌లో ఘనంగా ఎస్‌ఎల్‌ఎఫ్-2 సమావేశం

### ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ కోసం మహిళల గుర్తింపు

### ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా సంఘాల బలోపేతం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాబుల్‌రెడ్డి నగర్ ఎస్‌ఎల్‌ఎఫ్-2 సమావేశం సోమవారం నిర్వహించారు . మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సంఘాల పారదర్శక నిర్వహణ లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.సమావేశంలో భాగంగా సంఘాల ఆడిట్ రిపోర్ట్‌ను సభ్యుల ముందుంచి సమీక్షించారు. అలాగే ఎస్‌ఎల్‌ఎఫ్ బాడీలో మార్పులు, చేర్పులపై సభ్యులతో చర్చించి పలు సూచనలు స్వీకరించారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ కోసం అర్హత కలిగిన మహిళలను గుర్తించే అంశంపై కూడా సమావేశంలో చర్చించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా నూతన మహిళా సంఘాలను గుర్తించి ఏర్పాటు చేయడం ద్వారా మరింత మంది మహిళలను సంఘాల కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఇటువంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని సమావేశంలో సభ్యులు పేర్కొన్నారు.

## ప్రజా కళలతో ప్రజలను చైతన్యవంతం చేయాలి

### ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజా కళల ప్రదర్శన ద్వారా ప్రజలను నిత్యం చైతన్యవంతం చేయాలని ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ కార్యదర్శి నందిగామ కృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో ప్రజానాట్యమండలి మండల కమిటీ సమావేశం అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య విష సంస్కృతి సాంప్రదాయాల ప్రభావంతో ప్రజా కళల పట్ల ఆదరణ తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా కళలు జానపద వృత్తి కళారూపాలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు విషయ సంస్కృతికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు. సమావేశంలో ప్రజానాట్యమండలి పాలేరు డివిజన్ ఉపాధ్యక్షులు దేగల వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి కాల్వకోటేశ్వరరావు, టిడిపి రాములు, సామల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తోటి విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు మండల పరిధిలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003 - 04 సంవత్సరములో 10 వ తరగతి విద్యను అభ్యసించిన పలివెల కు చెందిన పాలకూర వెంకన్న మృతి చెందారు.తోటి విద్యార్థులు 55 వేల రూపాయలు వెంకన్న కూతురు పేరుమీద డిపాజిట్ చేసి అండగా నిలిచారు.. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.బోయ లింగస్వామి, కుంరెడ్డి నవీన్ రెడ్డి, పంతంగి రవి,స్వామి,లింగస్వామి,అశోక్ తోటి మిత్రులు పాల్గొన్నారు.



## ఓఆర్ఆర్ పై ప్రయాణికులకు ట్రాఫిక్ భద్రత సూచనలు

### తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

### ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### ఆర్ జి ఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్



**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పై ప్రయాణించే వాహన దారులకు ట్రాఫిక్ భద్రతపై తెలంగాణ పోలీస్, హెచ్ఎం డీఏ, ఐఆర్బీ, హెచ్‌జీసీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ జి ఐ ఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ ప్రయాణికులకు ట్రాఫిక్ అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి పలు భద్రతా సూచనలు జారీ చేశారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఓఆర్ఆర్ పై వాహనాలను పార్కింగ్ చేయడం, రోడ్డుపై నిలిపివేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. అధిక వేగంతో వచ్చే వాహనాల కారణంగా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందన్నారు.ఓఆర్ఆర్ మార్గమంతా 24 గంటల పాటు సీసీ కెమెరాల నిఘా అమలులో ఉందని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించబడతాయని తెలిపారు.వాహనాలకు యాంత్రిక లోపం ఏర్పడిన సందర్భంలో వెంటనే పార్కింగ్ లైట్లు ఆన్ చేసి, హెచ్చరిక సూచిక బోర్డులు లేదా ప్రతిబింబించే త్రిభుజాకార హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 14449 లేదా 18005996699 నంబర్లకు సంప్రదించాలని అధికారులు తెలిపారు.మీ భద్రత -- మీ కుటుంబ రక్షణ" అనే నినాదంతో ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ వివరాలను ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ వెల్లడించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఐకేపి వివోఏలకు కనీస వేతనాలు పెంచాలి

### పాత్లావత్ గట్ట్యా నాయక్ బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పత్లావత్ గట్రా నాయక్



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** రాష్ట్ర ప్రభుత్వం వివోఏలకు కనీస వేతనం పెంచి వారికి న్యాయం చేయాలని బి.ఎం.పి పార్టీ జిల్లా అధ్యక్షులు పరిగి కాంట్రాస్ట్ స్టేట్ ఎమ్మెల్యే గట్ట్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ఐకేపివీవోఏ లు చేస్తున్నా సమ్మె రాజ్యాంగ బద్ధమైనదని, సోమవారం వారు ఆ సమ్మెలో పాల్గొని వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జెఏసి రాష్ట్ర స్థాయి అదేశానుసారంగా సమ్మె 8వ రోజు చేరింది నియోజకవర్గ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు,వీ వో ఎ లు తమ న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు.గతంలో ప్రస్తుత పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వీవోఎలకు నెలకు కనీస వేతనాలు 26,000/- ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నపుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యామం చేశారని వారు గుర్తు చేశారు.ఇప్పుడు అధికారం లో వచ్చిన తర్వాత హామీలను మరిచి పరిపాలిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఐకెపి వివోఏల సమస్యను తీసుకుపోవాలని వారు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను డిమాండ్ చేశారు.పరిగిలోని ఎంపీడీఓ ఆఫీస్ నుండి ర్యాలీ గా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఐకెపి వివోఏల ప్రధానం మైన డిమాండ్ లు కనీసవేతనం 20000/-వేలకు పెంచాలి.హెచ్ ఆర్ పాలసీ అమలు చ్చేయాలని,సీనియర్ వివోఏ లను సిసి లుగా గుర్తిచి పదవులు కల్పించాలని,కనీసం 20 లక్షలా ఇన్సూరెన్స్ సౌఖర్యం కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలనిఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.లేని ఎడాలా బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్టీ లను, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున్న వీవోఏల హక్కులు సాధించేవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పిఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, నియోజకవర్గ స్థాయి ఐకేపీ వీవోఏ లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకమని అన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సేవలు సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి,రాష్ట్ర రైతు సంక్షేమ సంఘం సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్,గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసోజు మధనా చారీ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న,బొల్క చంద్రయ్య సోమిరెడ్డి మల్లారెడ్డి ,పసుల యాదగిరి ,కాసోజ్ ఉపేందర్,సామ రాజశేఖర్ రెడ్డి, కాసోజు మధు చిప్పలపల్లి సందీప్ గుర్రం వెంకన్న బొబ్బ సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌అండ్‌టీ గెస్ట్ హౌస్‌లో అగ్ని ప్రమాదం..!!

### ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సంకీర్త్ ఐపీఎస్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామ సమీపంలోని ఎల్‌అండ్‌టీ గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటన కలకలం రేపింది. ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సోమవారం ఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు. అనంతరం అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించగా, వారు వేగంగా స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో గెస్ట్ హౌస్‌లోని ఫర్నిచర్, ఎలక్ట్రికల్ సామగ్రి, ఇతర వస్తువులు దగ్ధమైనట్లు సమాచారం. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.